Published from Kadapa

ప్రజాభూమి
ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com


నేటి నుండి ఘనంగా మంగంపేటలో
శ్రీ వీరాంజనేయ స్వామి జయంత్యుత్సవాలు
లోపలి పేజీలో

కడప KADAPA | సంపుటి:01 | సంచిక:173 | బుధవారం | మే 21, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 3/-
Vol.No.01 | Issue No.173 | Wednesday | 21 May 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 8 | Rs 3\-
published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana

# 35 వేల ఉద్యోగాల కల్పనకు కేబినెట్ ఆమోదం

**ఏపీ లెదర్ ఫుట్‌వేర్ పాలసీ 4.0కి కేబినెట్ ఆమోదం**

**పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డులో ఆమోదించిన 11 సంస్థలకు కేబినెట్‌లో ఆమోదం**

**రూ.30 వేల కోట్ల పెట్టుబడులు, 35 వేల ఉద్యోగాల కల్పనకు కేబినెట్ ఆమోదం**



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ముత్తుకూరులో ఏపీఐఐసీకి 615 ఎకరాలు కేటాయించేందుకు ఏపీ కేబినేట్ ఆమోదం తెలిపింది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంగళవారం మంత్రివర్గ సమావేశం ముగిసింది. ఈ కేబినేట్ మీటింగ్ లో ముత్తుకూరులో ఏపీఐఐసీకి 615 ఎకరాలు కేటాయించి ఇక్కడ పారిశ్రామిక పార్కు ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనకు కేబినేట్ ఆమోదం తెలిపింది. అంతేకాకుండా తాడిమర్రిలో అదానీ పవర్‌కు 500 మెగావాట్లు అలాగే కొండాపురంలో 1000 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులకు భూ కేటాయింపునకు కేబినేట్ ఆమోదం తెలిపింది. ఇందులో ఎకరానికి రూ.5 లక్షల చొప్పున భూమి కేటాయించాలని కేబినెట్ నిర్ణయించింది.

స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ల నియామకానికి

ఇక 2 వేల 260 స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ల నియామకానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. హైదరాబాద్‌లోని పొట్టిశ్రీరాములు తెలుగు యూనివర్సిటీని ఏపీకి తరలించే ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. విద్యార్థులకు కోచింగ్ ఇచ్చేందుకు స్టడీసెంటర్ల ఏర్పాటుకు అంబేడ్కర్ ఓపెన్ వర్సిటీకి అనుమతి ఇచ్చింది. అలాగే అమరావతి బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ద్వారా లీగల్ వర్సిటీ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. దుకాణాల ద్వారా రేషన్, ఇతర సరకులు ఇచ్చే ప్రతిపాదనపై కేబినెట్‌లో చర్చ జరిగింది. ఏపీ లెదర్ ఫుట్‌వేర్ పాలసీ 4.0కి కేబినెట్ ఆమోదం తెలిపింది. పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డులో ఆమోదించిన 11 సంస్థలకు కేబినెట్‌లో ఆమోదం లభించింది. రూ.30 వేల కోట్ల పెట్టుబడులు, 35 వేల ఉద్యోగాల కల్పనకు కేబినెట్ ఆమోద ముద్రవేసింది.కేబినెట్ మీటింగ్ అనంతరం తాజా రాజకీయ పరిస్థితులపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు. లిక్కర్ స్కామ్ లో విచారణ పారదర్శకంగా జరుగుతోందని, ఎవరూ కూడా అనవసరంగా మాట్లాడి వివాదాలకు తావివ్వొద్దన్నారు. ఇక ప్రధాని ఆధ్వర్యంలో జరిగే యోగా డేను విజయవంతం చేయాలని మంత్రులకు సీఎం సూచించారు.



# రోహింగ్యాల వలసలతో పెను ముప్పు: పవన్ కల్యాణ్

ప్రజాభూమిప్రతినిధి,గన్నవరం :-

రోహింగ్యాల అక్రమ వలసలు రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను తీవ్రతరం చేయడమే కాకుండా, దేశ అంతర్గత భద్రతకు కూడా పెను ప్రమాదంగా పరిణమిస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కొందరు ప్రభుత్వ యంత్రాంగంలోని వ్యక్తుల సహకారంతోనే రోహింగ్యాలు ఇక్కడ స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకుంటున్నారని, వారికి సులభంగా ఆధార్, ఓటరు, రేషన్ కార్డులు కూడా అందుతున్నాయని సంచలన ఆరోపణలు చేశారు. గన్నవరం ఎయిర్ పోర్టులో పవన్ కల్యాణ్ జాతీయ మీడియాతో మాట్లాడారు. గతంలో, ముఖ్యంగా 2017-18 సంవత్సరాల మధ్యకాలంలో, పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతా నుం చి పెద్ద సంఖ్యలో రోహింగ్యాలు బం గా రం పని నిమిత్తం ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతా లకు వలస వచ్చారని పవన్ కల్యాణ్ గుర్తుచేశారు. మయన్మార్‌కు చెందిన ఈ రోహింగ్యాల వలసల వల్ల స్థానిక యువత తీవ్రంగా నష్టపోతోందని, వారికి దక్కాల్సిన ఉద్యోగావకాశాలు చేజారిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. "తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో స్థానికులకే ఉద్యోగాలు దక్కాల న్నది ఎప్పటి నుంచో ఉన్న ప్రధాన డిమాండ్. తెలంగాణ ఉద్యమంలోనూ ఇది కీలక నినాదం.

మిగతా 2లో

## సరిహద్దుల్లో సైనికుల కంటే ఎక్కువగా పోలీసులు అప్రమత్తంగా ఉండాలి: పవన్ కల్యాణ్

2

# మరో 2 రోజులు ఏపీ వ్యాప్తంగా వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తం

-ఐఎండీ భారీ వర్షాల హెచ్చరికలతో అధికార యంత్రాంగానికి హోంమంత్రి ఆదేశాలు

-విపత్తు నిర్వహణ శాఖ 24x7 సంసిద్ధతో ఉండాలని ఆదేశం ప్రాణ నష్టం జరగకుండా అధికార యంత్రాంగం సమన్వయంతో ముందుకెళ్లాలి

-పిడుగులు, వరదలపై ప్రజలు, రైతులను ముందస్తుగా అలెర్ట్ చేయాలి

-విపత్తు నిర్వహణ సంస్థ ఎండి రోణంకి కూర్మనాథ్ తో



**సచివాలయంలో సమీక్ష నిర్వహించిన హోంమంత్రి**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం కారణంగా ఏపీ వ్యా ప్తంగా కురవనున్న భారీ వర్షాలపై కూ టమి ప్రభుత్వం అప్రమత్తమైంది. ఏలూరు, రేపల్లె, పొన్నూరు ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికార యంత్రాంగానికి హోం, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత కీలక ఆదేశాలిచ్చారు.

మిగతా 2లో

# ఐసెట్ ఫలితాలు విడుదల...

## మీ ఉజ్వల భవిష్యత్తుకు నా శుభాకాంక్షలు: నారా లోకేశ్

**ఏపీ ఐసెట్-2025 ఫలితాలు విడుదల**

**95.86 శాతం మంది విద్యార్థుల ఉత్తీర్ణత**

**మొదటి ర్యాంకు సాధించిన మేకా మనోజ్**

**వెబ్సైట్ లో అందుబాటులో ర్యాంక్ కార్డులు**

**మంత్రి నారా లోకేశ్ నుంచి విద్యార్థులకు అభినందనలు**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఏపీ ఐసెట్-2025) ఫలితాలు గురువారం వెలువడ్డాయి. అభ్యర్థులు తమ ఫలితాలను అధికారిక వెబ్‌సైట్ https://cets.apsche.ap.gov.in/ICET/ ద్వారా తెలుసుకోవచ్చు.ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.పి. రాజశేఖర్ ఈ ఫలితాలను విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి పర్యవేక్షణలో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ పరీక్షల నిర్వహణ బాధ్యతలు చేపట్టింది. మే 7వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా 93 కేంద్రాల్లో, హైదరాబాద్‌లోని ఒక కేంద్రంతో కలిపి మొత్తం 94 కేంద్రాల్లో రెండు సెషన్లలో ఈ పరీక్షను నిర్వహించిన విషయం తెలిసిందే.

మిగతా 2లో



2

## నిజాన్ని నిర్భయంగా చెప్పడం ప్రకాశం పంతులు నైజం

టంగుటూరి ప్రకాశం పంతులు వర్ధంతికి మంత్రి లోకేశ్ నివాళి

ఆంధ్ర రాష్ట్ర తొలి సీఎంగా ప్రగతికి బాటలు వేశారన్న లోకేశ్

ప్రజా సంక్షేమానికి అహర్నిశలు కృషి చేశారని కితాబు

స్వాతంత్ర్య ఉద్యమం, స్వరాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించారని వెల్లడి

ఆయన జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఉద్ఘాటన

**5 జిల్లాల స్థానిక సంస్థల్లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులతో పార్టీ కేంద్ర కార్యాలయంలో వైయస్ జగన్ భేటీ**

**మనం రాక్షస యుగంలో ఉన్నాం**

**చంద్రబాబు పాలనలో రాజకీయాల నైతిక పతనం**

**కేసులు ఎదుర్కోవాలి. జైళ్లకూ వెళ్లగలగాలి**

**అప్పుడే రాజకీయాల్లో ఉండగలం. చేయగలం**

**వైయస్ జగన్ స్పష్టీకరణ**

**పట్టపగలు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు**

**స్థానిక ఉప ఎన్నికల్లో గెలుపునకు దారుణ వ్యవహారం**

**ఎక్కడా మెజారిటీ లేకపోయినా దిగజారి పోతున్నారు**

**కోరం లేకుండా చేసి, పదవులు ప్రకటించుకుంటున్నారు**

**వైయస్ జగన్ వెల్లడి**

**ఏడాదిలోనే కూటమి ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత**

**ప్రజలు చంద్రబాబును తీవ్రంగా ద్వేషిస్తున్నారు**

**ఎన్నికల్లో ఇచ్చిన ఏ హామీలు అమలు చేయలేదు**

**అందుకే ఆయనపై అంత తీవ్ర వ్యతిరేకత వచ్చింది**

**రేపటి ఎన్నికల్లో ఫుట్‌బాల్‌ను తన్నినట్లు తంతారు**

**గుర్తు చేసిన వైయస్ జగన్**

**వైయస్ఆర్‌సీపీకి కార్యకర్తలే నెంబర్ వన్**

**జగన్ 2.0లో పార్టీ కార్యకర్తలకు అత్యధిక ప్రాధాన్యం**

**ఇప్పుడు మీ కష్టాలు స్వయంగా చూస్తున్నాను**

**ఎవరు అన్యాయం చేసిన పేరు రాసి పెట్టుకొండి**

**అది ఏ బుక్ అయినా సరే, వారి పేర్లు రాయండి**

**వచ్చేది మన ప్రభుత్వమే. వారికి సినిమా చూపిస్తాం**

**రిటైర్ అయినా, దేశాలు దాటిపోయినా లాక్కొస్తాం**

**సమావేశంలో వైయస్ జగన్ ప్రకటన**

# రాష్ట్రంలో రాక్షస పాలన

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:

రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోందని, మనం రాక్షస యుగంలో ఉన్నామని, చంద్రబాబు పాలనలో రాజకీయాల నైతికంగా పతనం అయ్యాయని మాజీ ముఖ్యమంత్రి, వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. చంద్రబాబు పరిపాలనలో కేసులు ఎదుర్కోవాలని.. అలాగే జైళ్లకూ వెళ్లగలగాలని, అలాంటి వారే ఇప్పుడు రాజకీయాలు చేయగలరని, రాజకీ యాల్లో మనుగడ కొనసాగించగలరని ఆయ న తెలిపారు. కోనసీమ జిల్లా రామచంద్రాపురం మున్సిపాలిటీ, పార్వతీపురం మన్యం జిల్లా పార్వతీపురం మున్సిపాలిటీ, పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు నియోజకవర్గం యలమంచిలి మండలం, శ్రీ సత్యసాయి జిల్లా రాప్తాడు నియోజకవర్గం, రామగిరి మండలం, గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ)కి చెందిన వైయస్ఆర్‌సీపీ ప్రజాప్రతినిధులతో వైయస్ జగన్ సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఆయన ఏమన్నారంటే..: అలా ఉండగలిగినప్పుడే..:

మీ అందరితో ఈరోజు సమావేశం కావడం ఎంతో సంతోషకరం.



మిగతా 2లో

## రోహింగ్యాల వలసలతో పెను ముప్పు

మొదటిపేజీ తరువాయి

కానీ, దేశ సరిహద్దులు దాటి వచ్చిన రోహింగ్యాలు ఇక్కడే తిష్టవేసి, మన యువత ఉపాధిని దెబ్బతీస్తున్నారు" అని పవన్ పేర్కొన్నారు.వారికి మన దేశంలో స్థిరపడేందుకు అవసరమైన గుర్తింపు కార్డులు ఎలా లభిస్తున్నాయన్న దానిపై ఆయన తీవ్ర సందేహాలు వ్యక్తం చేశారు. "మన వ్యవస్థలోని కొందరు వ్యక్తులు వారికి సహకరించడం వల్లే ఇది సాధ్యమవుతోంది. దీనిపై లోతైన విచారణ జరగాలి. రోహింగ్యాలు మన పౌరులుగా మారి, మన అవకాశాలను ఎలా కొల్లగొడుతున్నారనే దానిపై ప్రజల్లో చైతన్యం రావాలి," అని ఆయన అన్నారు. ఈ వలసల వల్ల కేవలం నిరుద్యోగమే కాకుండా, అంతర్గత భద్రతకు కూడా ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు.రోహింగ్యాలు స్థానికులుగా మారడానికి సహకరిస్తున్న యంత్రాంగంపై కఠిన నిఘా ఉంచాలని, అంతర్గత భద్రత విషయంలో మరిన్ని పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ, ఒక రాజకీయ పార్టీ అధ్యక్షుడిగా తాను పోలీసు ఉన్నతాధికారులకు లేఖ కూడా రాసినట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ సమస్య తీవ్రతను గుర్తించి, తక్షణమే చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు.

# సంపాదకీయం

## సింధూ జలాలు నిలిపేసిన భారత్..

## పాక్‌కు చైనా సాయం




భారత్-పాకిస్తాన్ మధ్య ప్రస్తుతం తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న వేళ.. పాకిస్తాన్‌కు అన్ని రకాలుగా చైనా మద్దతు ఇస్తోంది. ఇప్పటికే భారత్‌పై దాడి చేసేందుకు ఆయుధాలు సరఫరా చేసిన చైనా.. ఇప్పుడు భారత్ కొట్టిన దెబ్బ పాకిస్తాన్‌పై పడకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తోంది. ఉగ్రవాదులకు ఆశ్రయం ఇవ్వడం.. వారిని భారత్‌పై ఉసిగొల్పి దాడులు చేసేందుకు సహాయ పడుతున్న పాకిస్తాన్‌కు గట్టిగా బుద్ధి చెప్పాలని నిర్ణయించుకున్న భారత్.. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత కఠినంగా వ్యవహరిస్తోంది. ఈ క్రమంలోనే సింధూ నదీ జలాల ఒప్పందాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన భారత్.. పాకిస్తాన్‌ను కోలుకోలేని దెబ్బ తీసింది. ఇప్పటికే తాగు, సాగునీటికి అవస్థలు పడుతున్న పాకిస్తాన్.. సింధూ నదీ జలాలు కూడా ఆగిపోవడంతో కరువుతో అల్లాడుతుందని అంతా భావించారు. అయితే భారత్ చేస్తున్న ప్రయత్నాన్ని నీరు గార్చేందుకు.. చైనా మధ్యలోకి వచ్చింది. పాక్‌లో నిర్మిస్తున్న ప్రాజెక్టు పనులను వేగవంతం చేసింది. సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్ తెలిపిన వివరాల ప్రకారం.. మొహమండ్ హైడ్రోపవర్ ప్రాజెక్ట్ పాకిస్తాన్‌కు ఒక ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్‌గా భావిస్తున్నారు.

చైనా సహాయంతో ఈ ప్రాజెక్ట్ నిర్మిస్తుండగా.. ప్రభుత్వ ఆధ్వర్యంలోని చైనా ఎనర్జీ ఇంజనీరింగ్ కార్పొరేషన్ 2019 నుంచి వాయువ్య పాకిస్తాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లో దీన్ని నిర్మిస్తోంది. వచ్చే ఏడాది నాటికి పూర్తి కావాల్సిన ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా డ్యామ్‌లో కాంక్రీట్ నింపే పని మొదలు పెట్టడంతో కీలక దశకు చేరుకున్నట్లు సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. అయితే ఇది ప్రాజెక్ట్ నిర్మాణంలో ఒక కీలక నిర్మాణ మైలురాయి అని చైనా ప్రభుత్వ ఛానెల్ సీసీటీవీ అభివర్ణించింది. మరోవైపు.. పాకిస్తాన్ ఉప ప్రధానమంత్రి, విదేశాంగ మంత్రి ఇషాక్ దార్.. చైనా అగ్ర దౌత్యవేత్త వాంగ్ యీని కలిసేందుకు సోమవారం బీజింగ్‌కు వెళ్లారు. అయితే ఇలాంటి సమయంలో ఈ ప్రాజెక్ట్ వేగం పుంజుకోవడం గమనార్హం. వర్షాలు కురిసినపుడు వచ్చే వరద నివాస ప్రాంతాలను ముంచేయకుండా ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లో నీటిని ఒడిసిపట్టేందుకు ఈ మోహమండ్ డ్యామ్‌ను నిర్మిస్తున్నారు. అంతేకాకుండా ఈ డ్యామ్ నుంచి 800 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయాలని నిర్ణయించుకున్నారు. అంతేకాకుండా ఖైబర్ పఖ్తుంఖ్వా రాజధాని పెషావర్ నగరానికి నిత్యం సుమారు 300 మిలియన్ గ్యాలన్ల శుభ్రమైన తాగు నీటిని సరఫరా చేయడానికి ఉద్దేశించిన ఒక బహుళ ప్రయోజన ప్రాజెక్ట్ అని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి.అయితే ఇటీవల పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్తాన్‌కు భారత్ నీటిని నిలిపివేసింది.

అదే సమయంలో రెండు దేశాల మధ్య ప్రస్తుతం తీవ్ర ఉద్రిక్తతలు ఉన్న సమయంలో పాకిస్తాన్‌కు మద్దతుగా చైనా ఈ ముందడుగు వేయడం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్తాన్ ఒప్పంద నిబంధనలను ఉల్లంఘించిందని పేర్కొన్న భారత్.. 1960 నాటి సింధు జలాల ఒప్పందాన్ని ఇటీవల నిలిపివేసింది.

ఈ ఒప్పందం ప్రకారం.. సింధు, జీలం, చీనాబ్ నదుల నీటిని ఉపయోగించుకునే హక్కు పాకిస్తాన్‌కు ఉండగా.. రావి, బియాస్, సట్లెజ్ నదులపై భారత్‌కు హక్కులు ఉన్నాయి.

ఈ నదులు పాకిస్తాన్ తాగునీటి, వ్యవసాయ అవసరాలకు దాదాపు 80 శాతం నీటిని అందిస్తాయి.

# మరో 2 రోజులు ఏపీ వ్యాప్తంగా వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తం

మొదటిపేజీ తరువాయి

సచివాలయంలోని హోం,విపత్తు శాఖ మంత్రి అనిత కార్యాలయంలో విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ కూర్మనాథ్‌తో ఆమె సమీక్ష నిర్వహించారు. జలమయమైన లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఏ కష్టం రాకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. కర్నూలు జిల్లాలో తుంగభద్ర, వేదావతి నదులు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో అక్కడి ప్రజలను అప్రమత్తం చేసి అవసరమైతే ముందస్తు రక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాబోయే 2 రోజులూ ఉత్తరాంధ్రలో విస్తారంగా వర్షాలు, తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య, శ్రీ సత్యసాయి, అనంతపురం, కర్నూలు, నంద్యాల జిల్లాలలో భారీ వర్షాలు కురుస్తాయని ఇప్పటికే భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్, విపత్తు, విద్యుత్, రోడ్లు, భవనాల శాఖల జిల్లాల అధికార యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. విజయనగరం, విశాఖ, ఉభయగోదావరి జిల్లాలు, కృష్ణా, గుంటూరు, బాపట్ల జిల్లాలలోనూ వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో విపత్తు నిర్వహణ శాఖ సంసిద్ధంగా ఉండి పిడుగులు, ఉరుములు,వరదలు, ఈదురుగాలుల వంటి సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఆయా ప్రాంత ప్రజల మొబైళ్లకు సందేశాలు, ఐవీఆర్ఎస్ ఫోన్ కాల్స్ ద్వారా అప్రమత్తం చేసి ప్రాణ, ఆస్తి నష్టాలు జరగకుండా చూడాలని ఆదేశించారు. గంటకు 50-60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉండడంతో ప్రమాదాలకు తావు లేకుండా విద్యుత్ సరఫరా ముందుగానే నిలిపివేయడంపై దృష్టి పెట్టాలన్నారు. మరోవైపు చురుగ్గా కదులుతున్న నైరుతి రుతుపవనాలు అనుకున్న సమయానికంటే ముందుగానే కేరళను తాకే అవకాశం ఉండడంతో విపత్తు నిర్వహణ శాఖ అన్ని విధాల సంసిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విపత్తునిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ పాల్గొన్నారు.

## మీ ఉజ్వల భవిష్యత్తుకు నా శుభాకాంక్షలు: నారా లోకేశ్

మొదటిపేజీ తరువాయి


ఈ ఏడాది ఐసెట్ పరీక్షకు మొత్తం 37,572 మంది దరఖాస్తు చేసుకోగా, 34,131 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో 32,719 మంది అర్హత సాధించారు. అంటే, ఉత్తీర్ణతా శాతం 95.86%గా నమోదైంది.

మీ ఉజ్వల భవిష్యత్తుకు నా శుభాకాంక్షలు:
నారా లోకేశ్

ఈ సందర్భంగా రాష్ట్ర విద్య శాఖ మంత్రి నారా లోకేశ్ విద్యార్థులకు అభినందనలు తెలిపారు. "ఏపీ ఐసెట్ లో అర్హత సాధించిన విద్యార్థులందరికీ అభినందనలు. ఫలితాలు ఇప్పుడు https://cets.apsche.ap.gov.in/ICET , వాట్సాప్ గవర్నెన్స్ నెం. 9552300009 లో అందుబాటులో ఉన్నాయి. మీ ఉజ్వల విద్యా భవిష్యత్తుకు నా శుభాకాంక్షలు" అని పేర్కొన్నారు.

ఐసెట్-2025 టాపర్ల వివరాలు ఇలా ఉన్నాయి...మేకా మనోజ్ 197.91 మార్కులతో మొదటి ర్యాంకు కైవసం చేసుకోగా, డి. సందీప్ రెడ్డి 179.51 మార్కులతో రెండో ర్యాంకు, ఎస్. కృష్ణ సాయి 178.51 మార్కులతో మూడో ర్యాంకు సాధించారు.

అలాగే, వల్లూరి సాయిరామ్ సాత్విక్ 175.69 మార్కులతో నాలుగో ర్యాంకు, రావూరి మాధుర్య 175.45 మార్కులతో ఐదో ర్యాంకును దక్కించుకున్నారు.కాగా, మే 10వ తేదీన ప్రాథమిక 'కీ' ని విడుదల చేసి, మే 12వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు అభ్యంతరాలను స్వీకరించారు. వచ్చిన అభ్యంతరాలను నిపుణుల బృందం పరిశీలించి, తుది 'కీ' ని రూపొందించింది. ఈ తుది 'కీ' ఆధారంగానే ఫలితాలను వెల్లడించారు. అర్హత సాధించిన విద్యార్థులు తమ ర్యాంకు కార్డులను అధికారిక వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని అధికారులు సూచించారు. తదుపరి అడ్మిషన్ల ప్రక్రియకు సంబంధించిన షెడ్యూల్‌ను ఉన్నత విద్యామండలి త్వరలో విడుదల చేయనుంది.



హనుమ నీ నామంబుయని
మదిమురువగఆనందమంజులం
యబ్బురముపు!రామశ్రీ రఘురా
మరామతారక నామసీతామనో
హరాచిన్మయాన!పింగళ వర్ణపు
మంగళరూపంబుసింధూరపు
వెలుగుసింహతేజ!
అంధకారపు
బంధయాఘాతమున
జారుదీనజనుల
వరవానరేంద్ర!
కనులుమూసినీదుకవన రాముని
తల్వజానకిపతి బజన పాణమను
చురామశ్రీరఘుపతినామజపము
జేయుకామ రూపధరివి
కార్యశూర!

## నిజాన్ని నిర్భయంగా చెప్పడం ప్రకాశం పంతులు నైజం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు 'ఆంధ్రకేసరి' టంగుటూరి ప్రకాశం పంతులు వర్ధంతి సందర్భంగా రాష్ట్ర ఐటీ, విద్యా, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.

ప్రకాశం పంతులు సేవలను, ఆశయాలను ఈ సందర్భంగా లోకేశ్ స్మరించుకున్నారు.టంగుటూరి ప్రకాశం పంతులు ఆంధ్ర రాష్ట్ర ప్రగతికి విశేషమైన బాటలు వేశారని పేర్కొన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి నివాళులు అర్పిస్తున్నట్లు తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రకాశం పంతులు నిరంతరం శ్రమించారని కొనియాడారు.సమాజంలో జరిగే అన్యాయాన్ని ధైర్యంగా ఎదిరించడం, వాస్తవాలను నిర్భయంగా వెల్లడించడం టంగుటూరి ప్రకాశం పంతులు గారి సహజ లక్షణాలని లోకేశ్ కీర్తించారు.

భారత స్వాతంత్ర్య పోరాటంలోనూ, ఆంధ్ర రాష్ట్ర సాధనలోనూ ఆయన అత్యంత కీలకమైన పాత్ర పోషించారని గుర్తుచేశారు.ప్రకాశం పంతులు గారి జీవితం, ఆయన ఆచరించిన విలువలు నేటి యువతరానికి గొప్ప స్ఫూర్తినిస్తాయని మంత్రి లోకేశ్ అభిప్రాయపడ్డారు. ఆయన నిర్దేశించిన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## సరిహద్దుల్లో సైనికుల కంటే ఎక్కువగా పోలీసులు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాభూమిప్రతినిధి,గన్నవరం :-

దేశ సరిహద్దుల్లో సైనికులు ఎంతటి అప్రమత్తతతో విధులు నిర్వర్తిస్తారో, రాష్ట్రంలో అంతర్గత భద్రత విషయంలో పోలీసులు కూడా అంతే జాగరూకతతో వ్యవహరించాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. దక్షిణాది రాష్ట్రాలు ఉగ్రవాదులకు సున్నితమైన లక్ష్యంగా మారాయని, ఈ నేపథ్యంలో రాష్ట్ర పోలీసు యంత్రాంగాన్ని, పరిపాలన సిబ్బందిని అప్రమత్తం చేస్తూ తాను లేఖ రాసినట్లు ఆయన తెలిపారు. గన్నవరం విమానాశ్రయంలో జాతీయ మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.గతంలో కోయంబత్తూరు, హైదరాబాద్‌లలో జరిగిన ఉగ్రవాద దాడులను ప్రస్తావిస్తూ, ఆ సంఘటనలు తలచుకుంటే ఇప్పటికీ గుండె తరుక్కుపోతుందని పవన్ కల్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. "రాష్ట్రంలో ఉగ్రవాదుల జాడలు కనిపించిన నేపథ్యంలో రాష్ట్ర పోలీసు యంత్రాంగం మరింత అప్రమత్తంగా ఉండాలని డీజీపీ గారిని లేఖ ద్వారా కోరాను. పాలనా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని ఉగ్రవాద జాడలు న్న వారి విషయంలో కఠినంగా వ్యవహరించాలని సూచించాను" అని పవన్ వివరించారు.ముఖ్యంగా వలస వచ్చే వారి విషయంలో సరైన నిఘా ఉంచడం ద్వారా సంభవించబోయే ప్రమాదాలను నివారించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. అదేవిధంగా, తీర ప్రాంతంలో కూడా నిరంతర పర్యవేక్షణ, నిఘాను పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని ఉప ముఖ్యమంత్రి నొక్కిచెప్పారు. "గతంలో కాకినాడలో బయట వ్యక్తులు బోట్లలో వచ్చినట్లు కొన్ని వార్తలు వచ్చాయి. తీరంలో కొత్త వ్యక్తుల కదలికలు, వారి కార్యకలాపాలను నిశితంగా గమనించాలి. పోలీసులు అజాగ్రత్తగా ఉండకుండా అంతర్గత భద్రత విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి" అని ఆయన హితవు పలికారు.ఇటీవల తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో రాష్ట్రంలో కొన్ని ఉగ్రవాద జాడలు కనిపించినట్లు తెలిసిందని, ఈ పరిణామాల దృష్ట్యా నిఘా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని పవన్ కల్యాణ్ సూచించారు. అంతర్గత భద్రత విషయంలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించవద్దని పోలీసులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్రంలో రాక్షస పాలన

మొదటిపేజీ తరువాయి

ఎలాంటి పరిస్థితుల మధ్య మనం ప్రయాణం చేస్తున్నామో నా కంటే మీకే బాగా తెలుసు. మనం రాక్షస యుగంలో ఉన్నాం. కలియుగంలో అంటే చంద్రబాబు యుగంలో రాజకీయాలు చేయాలంటే.. కేసులు వేసినా భయపడొద్దు. జైళ్లకు పంపినా, చంద్రబాబు నిన్ను ఎదుర్కొంటాం అంటేనే, అలా ఉండగలిగినప్పుడే రాజకీయాల్లో ఉండగలం. రాజకీయాలు చేయగలం. అదే ఈ కలియుగంలో మనం నేర్చుకుంటున్న పాఠం. ఆ విధంగా ఈరోజు రాజకీయాలు తయారయ్యాయి.నాడు ఏనాడూ గతి తప్పలేదు: చంద్రబాబు ఈరోజు చేస్తున్న రాజకీయంలో కనీసం ఒక శాతం కూడా మనం చేయలేదు. ఏ ఒక్కరినీ ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేయలేదు. నాడు స్థానిక ఎన్నికల్లో అన్నీ మనం గెల్చాం. కేవలం రెండు మున్సిపాలిటీల్లో మనం ఓడిపోయాం. తాడిపత్రి మున్సిపాలిటీలో మనకు 16 మంది కౌన్సిలర్లు ఉంటే, టీడీపీకి 18 మంది ఉన్నారు. ఇద్దరిని లాగుదామని, మన ఎమ్మెల్యే అంటే, నేను వద్దన్నాను. ఎమ్మెల్యేను హౌజ్ అరెస్టు చేయించి, ఛైర్మన్ ఎన్నిక నిర్వహించాను. అదీ మనం చేసిన విలువలతో కూడిన రాజకీయం. నాడు జగనన్నకు చెబుతాం అని కార్యక్రమం పేరుతో, ఒక నెంబర్ ఇచ్చాను. దానికి ఎవరు ఫోన్ చేసినా, వెంటనే స్పందించి, సమస్యలు పరిష్కరించాం. అలాగే స్పందన అనే కార్యక్రమం వారం వారం నిర్వహించాం. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించాం. కలెక్టర్లు, మండల స్థాయిలో కూడా ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా, నేరుగా సీఎంఓ ఫాలోఅప్ చేసేది. అప్పుడు ఎక్కువ సమస్యలు టీడీపీ వారివే పరిష్కారమయ్యాయి. ఆరోజు కులం, మతం, రాజకీయం చూడకుండా మనం పాలించాం. అదే ఈరోజు పట్టపగలు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు.అయినా ఎవరూ మాట్లాడలేని పరిస్థితి. ఇలాంటి పరిస్థితిలో మనం రాజకీయం చేస్తున్నాం. ఈరోజు తిరువూరు చూసినా, ఎక్కడైనా అదే రాజకీయం.తిరువూరులో 20 మంది కౌన్సిలర్లలో 17 మంది వైయస్ఆర్‌సీపీకి చెందిన వారు కాగా, టీడీపీ నుంచి ముగ్గురే ఉన్నా, బలవంతంగా లాగే ప్రయత్నం చేస్తున్నారు. 5గురిని లాగారు. అయినా ఆ ఎన్నికలో మనమే గెలవాలి. ఎందుకంటే మన బలం 12. టీడీపీకి కేవలం 8 మంది మాత్రమే ఉన్నారు. టీడీపీకి బలం లేకపోయినా, పదవి కోసం దారుణంగా వ్యవహరిస్తున్నారు. కానీ, అది కూడా జరగకుండా పోలీసుల సహాయంతో ఎన్నిక జరగకుండా చూస్తున్నారు. మన నాయకులను హౌజ్ అరెస్టు చేశారు. టీడీపీ వారందరినీ రోడ్ల మీదకు వదిలారు. ఈరోజు కోర్టులో హౌజ్ మోషన్ మూవ్ చేశాం. పోలీసు బందోబస్తు కోరాం. ఎన్నికల జరగకుండా చూస్తున్నారు. నరసారావుపేటలో మొత్తం 17 గెల్చాం. కానీ వారిలో కొందరిని లాక్కున్నారు. దీంతో మనకు 13 మంది సభ్యులు ఉండగా, టీడీపీకి కేవలం ముగ్గురే ఉన్నారు. ఒకరు చనిపోయరు. కోరం లేకపోయినా గెల్చామని ప్రకటించుకున్నారు. కారంపూడిలో మొత్తం 14 వైయస్ఆర్‌సీపీ గెలిస్తే, ఆరుగురిని లాగారు. అయినా అక్కడ మన బలం 8 కాగా, టీడీపీకి ఆరుగురు మాత్రమే ఉన్నారు. అయినా అక్కడా కోరం లేకపోయినా గెల్చినట్లు ప్రకటించారు. చివరకు కుప్పంలోనూ అదే పరిస్థితి. కుప్పం మున్సిపాలిటీ, రామకుప్పంలోనూ అదే పరిస్థితి.రాప్తాడు నియోజకవర్గంలోని రామగిరిలో వైయస్ఆర్‌సీపీ 9 గెలిస్తే, టీడీపీ 1 మాత్రమే గెల్చింది. అయినా ఛైర్మన్ ఎన్నికలో అక్రమాలు.ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ, ఎందుకీ రాజకీయాలు? సీఎం స్థాయిలోనే అక్రమాలు చేస్తే ఎలా? ఒక పార్టీ మీద గెల్చినప్పుడు, వారిని లాక్కోవడం ఏమిటి? సీఎంగా ఉన్న వ్యక్తే ప్రజాస్వామ్యాన్ని కాపాడకపోవడం, పోలీసులను పెట్టి భయపెట్టడం ఏమిటి? మన పార్టీ నుంచి ముగ్గురిని లాక్కున్నారు. అయినా మనకు ఇంకా ఆరుగురు ఉన్నారు. మనదే మెజారిటీ. ఎన్నిక పెడితే మనమే గెలుస్తాం. అయినా దౌర్జన్యం చేసి, కోరం లేదని చెప్పి, ఎన్నిక గెల్చే ప్రయత్నం చేస్తున్నారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు నియోజకవర్గం, యలమంచిలిక్కడ వైయస్ఆర్‌సీపీ 14. టీడీపీ 4 గెల్చింది. ఒకరిని లాక్కున్నారు. మిగతావారు గట్టిగా నిలబడడంతో, ఏం చేయలేక వదిలేశారు. ఇలా ప్రజాస్వామ్యం ఖూనీ అయిన పరిస్థితుల్లో మనం ఏకం అవుతున్నాం. ఇంత మంచి చేసిన మనకే ప్రతిపక్షంలో కూర్చున్నాం అంటే..అదే చంద్రబాబు పరిస్థితి ఏమిటి? ఎన్నికలు ఎప్పుడొచ్చినా, ప్రజలు ఫుట్‌బాల్‌ను తన్నినట్లు తన్నుతారు. రాష్ర్టంలో విద్యా రంగం నిర్వీర్యం అయింది. ఇంగ్లిష్ మీడియమ్ లేదు. గోరుముద్ద నామమాత్రం అయింది.ఆస్పత్రుల నిర్మాణం మొదలు పెడితే, ఈ పెద్దమనిషి మొత్తం వదిలేశాడు. భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు. దాని కోసం మనం భూసేకరణ చేశాం. 30 శాతం పనులు చేశాం. రాష్ట్రంలో ఎక్కడైనా, ఏ ప్రాంతంలో అయినా, ఏ అభివృద్ధి అయినా జరిగింది అంటే కేవలం వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వంలోనే అని అన్నారు.

ప్రజాభూమి



## గ్రేటర్ విశాఖ డిప్యూటీ మేయర్‌గా దల్లి గోవింద్ రాజు ఎన్నిక

ప్రజా భూమి విశాఖపట్నం:



గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) డిప్యూటీ మేయర్‌గా దల్లి గోవింద్ రాజు ఎన్నికయ్యారు. మంగళవారం జరిగిన ప్రత్యేక సమావేశంలో మొత్తం 59 మంది కార్పొరేటర్లు హాజరయ్యారు. కోరం పూర్తయిన నేపథ్యంలో ఎన్నికను జాయింట్ కలెక్టర్ మయూరి అశోక్ సమక్షంలో నిర్వహించారు.ఎన్నిక ప్రక్రియ పూర్తైన అనంతరం జెసి మయూరి అశోక్, దల్లి గోవింద్ రాజును డిప్యూటీ మేయర్‌గా ఎన్నికైనట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా అధికారులు, పార్టీ నాయకులు గోవింద్ రాజుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## శాఖ పోర్టు జేపీ ఆఫ్ సోర్స్ కాంట్రాక్ట్ కార్మికుల సమ్మె సెక్సస్

ప్రజా భూమి విశాఖపట్నం



సిఐటియు ఆధ్వర్యంలో విశాఖపట్నం పోర్టు జేపీ ఆఫ్ సోర్స్ కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని, ఇప్పుడు పని చేస్తున్న 12గంటల నుంచి 8 గంటల పని ఉండాలని ఇప్పటికే గత మూడు నెలల నుండి కాంట్రాక్టర్ కి, డి.సీ, సెక్రటరీ కి, చైర్మన్ కి, అధికారులకి తెలియజేసిన ఫలితం లేని కారణంగా ఈ రోజు నుంచి నిర్వధిక సమ్మె చేయడం జరుగుతుంది. దాని బాగంగా పోర్టు చైర్మన్ ఆఫీస్ వద్ద ధర్నా జరిగింది.ఈ ధర్నాలో యూనియన్ అధ్యక్షులు బి జగన్ మాట్లాడుతూ గత 8 నెలల మెరైన్ డిపార్ట్మెంట్లో జేపీ ఆఫ్ సోర్స్( కాంట్రాక్టర్) కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారు. వారికి కనీస వేతనాలు జీవో ప్రకారం 23 వేల రూపాయలు ఇవ్వాలి కానీ 13,695 రూపాయలు మాత్రమే ఇస్తున్నారు, మిగిలిన సుమారు పదివేల రూపాయలు అక్రమంగా కాంట్రాక్టర్ కార్మికులకు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారు, అలాగే 12 గంటలు పని చేపించుకోనే ఓటి కూడా ఇవ్వట్లేదు. వీక్లీ ఆఫ్,పండగ జాతియ సెలవులు ఇవ్వట్లేదు ఈ రకంగా చట్టాల్ని అమలు చేయని కాంట్రాక్టర్ ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై ఇప్పటికే మార్చి నెలలో కాంట్రాక్టర్ ని కలవడం జరిగింది.అలాగే డి.సీని కలవడం జరిగింది, చైర్మన్ గకి కూడా మెమోరండం ఇవ్వడం జరిగింది. అయినా పరిష్కారం చేయలేదు కాబట్టి ఈరోజు నుంచి నిరవధిక సమ్మె చెపట్టాం. ఈ రోజు పూర్తి స్థాయిలో సమ్మె లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జెపి ఆఫర్స్ కార్మికులు శ్రీను, తాత బాబు అప్పలరాజు, కనకరాజు తదితరులు పాల్గొన్నారు

## అధిష్టాన నిర్ణయమే శిరోధార్యం

**జనసేన పార్టీ శ్రేణులు పార్టీ నాయకత్వం ఆదేశాలు పాటిస్తూ ఎల్లప్పుడూ ఏకతాటి పై ఉంటుంది**

ప్రజాభూమి విశాఖపట్నం



ఈరోజు విశాఖ జీవీఎంసీ డిప్యూటీ మేయర్ గా దల్లి గోవిందరెడ్డి ని ప్రకటించిన నేపద్యంలో ఈ రోజు విశాఖ జనసేన పార్టీ నగర కార్యాలయం లో విశాఖ జనసేన పార్టీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలు పంచకర్ల రమేశబాబు, సుందరపు విజయకుమార్ జనసేన కార్పొరేటర్లు నగర కార్యలయంలో సమావేశమైయ్యారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీ అధిష్టానం నలుగురితో కూడిన సభ్యులను డిప్యూటీ మేయర్ గా పరిశీలినలో తీసుకొని, వారిలో ఫైనల్ గా ఇద్దరిలో ఒకరిని అధిష్టానం షీల్డ్ కవర్ లో పంపించారని తెలిపారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, పార్టీ అధిష్టానం ఆదేశాలను గౌరవిస్తూ, పార్టీ నిర్ణయం శిరోధార్యంగా , పార్టీ అభ్యున్నతికి పాటుపడాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ తెలిపారు. అనంతరం అక్కడ నుండి జీవీఎంసీ కి బయలుదేరారు,ఈ రోజు విశాఖ దక్షిణ నియోజకవర్గం పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ శివ ప్రసాద్ రెడ్డి పుట్టినరోజు సందర్బంగా విశాఖనగర జనసేనపార్టీ కార్యలయంలో ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, రమేష్ బాబు , విజయకుమార్ సమక్షంలో కేక్ ను కాట్చేశారు, శివప్రసాద్ , ఎమ్మెల్యే లు, కార్పొరేటర్లు, కార్యకర్తలు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసారు, అలాగే 39 వార్డ్ జనసేన పార్టీ అధ్యక్షులు మైలపల్లి చిన్న కి అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీ సభ్యులుగా నియమితులైన సందర్బంగా జనసేన పార్టీ నగర కార్యాలయం లో విశాఖ సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ దూస్సాలువతో సత్కరించి అభినందనలు తెలియజేసారు,

## జిల్లా నైపుణ్యాభివృద్ధి కేంద్రం లో టెక్నికల్ హబ్ ( టీ హబ్ ) స్థాపనపై క్షేత్ర స్థాయిలో కలెక్టర్ సమీక్ష...

**పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన నైపుణ్యాభివృద్ధి భవన పరిశీలన**

**జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



భవిష్యత్తులో నూతన ఆవిష్కరణలకు దోహదం చేసే టీ హబ్ ను రాజమండ్రి గ్రామీణ పరిధిలోని జిల్లా నైపుణ్యాభివృద్ధి కేంద్రం ప్రాంగణంలో ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియచేశారు.మంగళవారం ఉదయం రాజమహేంద్రవరం గ్రామీణ మండలం బొమ్మూరులో గల నైపుణ్యాభివృద్ధి కేంద్రం కార్యాలయం, ఆవరణ ను అధికారులతో కలిసి కలెక్టర్ సందర్శించారు. స్కిల్ డెవలప్మెంట్ కార్యాలయ భవనం పనుల పురోగతిని పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ... భవిష్యత్తులో జిల్లా యువతకు మరింత ఉపాధి, ఆవిష్కరణ అవకాశాలు కల్పించేందుకు ఈ ప్రాంగణంలో ప్రాథమిక శిక్షణ తరగతులు నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వ గ్రాంట్ తో టీ హబ్ ఆధునిక సంస్థ స్థాపన సాధ్యాసాధ్యాలపై పాలిటెక్నిక్ కాలేజీ ఆవరణలోని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ కి కేటాయించిన స్థలాన్ని పరిశీలించినట్లు తెలిపారు . స్థల లభ్యత, సద్వినియోగం, భవిష్యత్తు అవసరాలకు అనుకూలత పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిరుద్యోగ యువతకు స్టార్టప్‌లు, ఇన్నోవేషన్, టెక్నాలజీ రంగాల్లో మార్గదర్శకంగా నిలిచేలా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ను అభివృద్ధి చేయాలని ఆమె సూచించారు. కేంద్ర ప్రభుత్వ గ్రాంటు తో భవన నిర్మాణాలు పూర్తి చేసేందుకు చక్కటి ప్రణాళిక తయారు చేయాలని ఏపీ ఈ డబ్ల్యు ఐ డి సి అసిస్టెంట్ ఇంజినీర్ ఆదేశించారు.కేంద్ర నిధులతో చేపట్టనున్న నిర్మాణ పనులను వేగంగా పూర్తిచేయాలని ఆదేశించారు. ప్రస్తుత భవనంలో నైపుణ్య శిక్షణలు త్వరితగతిన ప్రారంభించాలని నైపుణ్యాధికారిని ఆదేశించారు. టీ హబ్ ద్వారా యువతలో నైపుణ్య శిక్షణ, ప్రోత్సాహం అందించాలని, తద్వారా ఆత్మవిశ్వాసం పెరిగి, స్వయం ఉపాధి పొందుతారనే అభిప్రాయాన్ని కలెక్టర్ వ్యక్తం చేశారు.కలెక్టర్ వెంట ఏ.డి ల్యాండ్ సర్వేయర్ బి. లక్ష్మీ నారాయణ, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి. వి.డి.జి. మురళి ఏపీ ఈ డబ్ల్యు ఐ డి సి సహాయ ఇంజనీర్ శంకర్ , తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్ ఎస్ ఎల్ పాయింట్ స్టాక్ వివరాలు రిజిస్టర్ తో తనిఖీ చేసిన ఆర్డీవో రాణి సుస్మిత

**క్షేత్ర స్థాయి పర్యటనలో తనిఖీలు నిర్వహించాల్సి ఉంటుంది**

**తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

మండల స్టాక్ పాయింట్లు వద్ద ఉన్న సరుకుల స్టాక్ వివరాలను , రిజిస్టరు ప్రకారం నిర్వహిస్తున్నారో? లేదో? , అదే విధంగా ప్రజా పంపిణీ వ్యవస్థ పనితీరును క్షేత్ర స్థాయి పర్యటన సందర్భంలో ఖచ్చితంగా తనిఖీ చెయ్యాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు.మంగళవారం చాగల్లు మండలం ఉనగట్ల ఎమ్ ఎస్ ఎల్ పాయింట్ , కొవ్వూరు పట్టణ ప్రాంతంలో ఉన్న చౌక ధరల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, కలెక్టర్ వెంట ఆర్డీవో రాణి సుస్మిత , తహసిల్దార్ లు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పౌర సేవలు అందించే క్రమంలో క్షేత్ర స్థాయిలో ఆయా వ్యవస్థల పనితీరు పై జిల్లా స్థాయి అధికారులు తనిఖీలు నిర్వహించాల్సి ఉందన్నారు. ఆమేరకు చాగల్లు మండలం ఉన్నకట్ల గ్రామంలోనీ మండల స్టాక్ పాయింట్ నిర్వహణ విషయంలో స్టాక్ నిర్వహణా, రిజిస్టర్ల నిర్వహణ ను పరిశీలించడం జరిగిందన్నారు. స్టాక్ పాయింట్ లో ఉన్న స్టాక్ , రిజిస్టర్ ప్రకారం సరిగ్గా ఉందో లేదో క్షుణ్ణంగా పరిశీలన చేసి నివేదిక అందచేయాలని ఆర్డీవో రాణి సుస్మిత ను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కొవ్వూరు పట్టణంలోని పలు చౌక ధరల దుకాణాన్ని పరిశీలించిన కలెక్టర్ , అక్కడ వినియోగదారులతో మాట్లాడడం జరిగింది. ప్రజా పంపిణీ వ్యవస్థ పనితీరును పట్ల, మోటార్ డెలివరీ యూనిట్స్ ద్వారా ఇంటి వద్దనే సరుకుల పంపిణీ పై వినియోగదారులు సంతృప్తి వ్యక్తం చెయ్యడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

## భారీ వర్షాలపై అధికారులను అప్రమత్తం చేశాం- కలెక్టరేట్‌లో కమాండ్ కంట్రోల్ కేంద్రం ఏర్పాటు

**- ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలిగినా సమాచారమివ్వండి**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశముందన్న వాతావరణ శాఖ, ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరికల నేపథ్యంలో జిల్లాలో రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్, మునిసిపల్, వ్యవసాయ తదితర శాఖల అధికారులను అప్రమత్తం చేసినట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా 9154 970 454 నంబరుతో కమాండ్ కంట్రోల్ కేంద్రం (సీసీసీ) ఏర్పాటు చేశామని.. ప్రజలు తమకు ఎలాంటి ఇబ్బంది కలిగినా ఈ నంబరులో



సంప్రదించి, సమాచారమివ్వాలని సూచించారు. తాగునీరు కలుషితం కాకుండా, సరఫరాలో ఆటంకం లేకుండా పంచాయతీరాజ్, మునిసిపల్ అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి, నిరంతరం పరిస్థితిని సమీక్షించాలన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా.. రోడ్లపై నిలిచిన నీటిని ఎప్పటికప్పుడు బయటకు పంపేందుకు అవసరమైన సిబ్బంది, ఇంజిన్లను సిద్ధం చేసినట్లు తెలిపారు. ఒకవేళ ఎక్కడైనా చెట్లు కూలితే వెంటనే తొలగించేలా ఆదేశాలిచ్చామన్నారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని.. చెట్ల కింద నిలుచోవడం వంటివి చేయొద్దని, వాహనాలను భద్రమైన ప్రదేశాల్లో పార్కింగ్ చేసుకోవాలని, వర్షాలు పడే సమయంలో అవసరమైతే తప్ప బయటకు వెళ్లొద్దని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి సహాయక చర్యలు అవసరమైనా చేపట్టేందుకు అధికారులు, సిబ్బంది సిద్ధంగా ఉన్నట్లు వివరించారు. వ్యవసాయ, అనుబంధ రంగాల జిల్లాస్థాయి అధికారులు క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయం చేసుకుంటూ పంటల రక్షణకు సంబంధించి తగు సూచనలు చేయాలన్నారు. ఒకవేళ విద్యుత్ స్తంభాలు నేలకొరిగితే వెంటనే పునరుద్ధరించి, సరఫరాకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు.

## జిల్లాలో యోగాంధ్రను విజయవంతం చేయాలి

**- యోగా ఔన్నత్యాన్ని చాటిచెప్పేలా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలి**

**- అధికారులతో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 21 నుంచి జూన్ 21 వరకు యోగాంధ్ర పేరుతో ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించనుందని.. నెల రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. యోగాంధ్రపై కలెక్టర్ లక్ష్మీశ మంగళవారం కలెక్టరేట్ నుంచి అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే యోగా ప్రాధాన్యతపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రతిఒక్కరూ కృషిచేయాలన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో యోగా సంబంధిత కార్యక్రమాలను నిర్వహించాలని, ఉద్యోగులు, సిబ్బంది కూడా కొంత సమయం పాటు యోగా సాధన చేయాలన్నారు. పాఠశాల,




కళాశాల విద్యార్థులకు వ్యాస రచన, వక్తృత్వం వంటి పోటీలు నిర్వహించాలని సూచించారు. బాపూ మ్యూజియం, కొండపల్లి ఖిల్లా, గాంధీ హిల్ వంటి చారిత్రక, పర్యాటక ప్రాంతాల్లోనూ యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు. రెవెన్యూ, పంచాయతీరాజ్, మునిసిపల్, వైద్య ఆరోగ్యం.. ఇలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి యోగాంధ్రను విజయవంతం చేసేందుకు కృషిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.టెలీ కాన్ఫరెన్స్‌లో విజయవాడ నగరపాలక సంస్థ మునిసిపల్ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎం, ఆర్‌డీవోలు కావూరి చైతన్య, కె.బాలకృష్ణ, కె.మాధురి, వివిధ శాఖల జిల్లాస్థాయి, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## దేశ రక్షణకు అంకితమైన సైనిక సంక్షేమంలో భాస్వాములు కండి..

**సైనిక సంక్షేమ నిధికి సహాయం సామాజిక భాధ్యత..**

**జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



దేశం కోసం ఆహర్నిసలు సేవలు అందిస్తూ విధి నిర్వహణలో అటుపోట్లను ఎదుర్కొంటున్న సైనికుల సంక్షేమంలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని సైనిక సంక్షేమ నిధికి సహాయం అందించడం సామాజిక భాధ్యతగా భావించి విరాళం అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమని కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. సైనిక సంక్షేమ నిధికి విరాళంగా కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంకు లిమిటెడ్ ప్రతినిధులు అందించిన లక్ష రూపాయల చెక్కును మంగళవారం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ఆయన ఛాంబర్‌నందు జిల్లా సైనిక సంక్షేమ అధికారి లెఫ్టనెంట్ కమాండర్ డా. కె. కళ్యాణ వీణకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశ రక్షణకు ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి ఆహర్నిశలు పోరాడి అమర వీరులైన సైనిక కుటుంబాలను ఆదుకోవాల్సిన భాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంకు లిమిటెడ్ ప్రతినిధులు సామాజిక భాధ్యతగా లక్ష రూపాయల విరాళాన్ని సైనిక సంక్షేమ నిధికి విరాళంగా అందించడం వారి దాతృత్వానికి నిదర్శనం అన్నారు. దేశ రక్షణ, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు భారత జవానుల ధైర్యసహసాలు తెగువకు జాతి యావత్తు గర్విస్తుందన్నారు. ఇటీవల పహల్గామ్‌లో ఉగ్రవాదుల దాడికి ప్రతికారంగా మన సైనికులు పోరాడిన తీరు ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. నేడు మనం స్వేచ్ఛంగా జీవించగలుగుతున్నామంటే అందుకు కారణం భారత సైనికుల రక్షణే కారణమన్నారు. దేశ రక్షణకి పాటుపాడుతున్న ప్రతి సైనికునికి మనం ఎంతో రుణపడి ఉన్నామన్నారు. వీర మరణం పొందిన సైనికుల తల్లిదండ్రులకు, వితంతువు అయిన భార్యకు అనాదులైన పిల్లలకు మనకు తోచిన రీతిలో స్పందించి విరాళాలు అందించడం ద్వారా కొంత మేరకు లోటు తీర్చగలిగే అవకాశం ఉంటుందన్నారు. సైనిక సంక్షేమ నిధికి సహాయం అందించేందుకు ముందుకు రావాలని కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ అధికార సర్జన్ లెఫ్టనెంట్ కమాండర్ డా. కె. కళ్యాణ వీణ, కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంకు లిమిటెడ్ జనరల్ మేనేజర్ కె.వి. మారుతిరావు, జిల్లా క్లస్టర్ హెడ్ టి. రామకృష్ణలు పాల్గొన్నారు.

## ఒలింపిక్ పతకం సాధనే లక్ష్యం కావాలి

**- వోల్గా ఆర్చరీ అకాడమీకి పీ4 స్ఫూర్తితో క్రీడా పరికరాలు**

**- మార్గదర్శిగా అమరావతి బోటింగ్ క్లబ్**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

విలువిద్యలో క్రీడాకారులకు మరింత నైపుణ్యాలను అందించి.. వచ్చే ఒలింపిక్ క్రీడల్లో వోల్గా ఆర్చరీ అకాడమీలో శిక్షణ పొందిన క్రీడాకారులు పతకాన్ని సాధించడమే లక్ష్యంగా శిక్షణ అందించి.. నగరానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని, పీ 4 విధానం స్ఫూర్తితో క్రీడా పరికరాలను అందించేందుకు ముందుకొచ్చిన అమరావతి బోటింగ్ క్లబ్ ప్రతినిధులను అభినందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.

మంగళవారం కలెక్టరేట్‌లో వోల్గా ఆర్చరీ అకాడమీకి రూ. 1.16 లక్షల విలువైన ఆర్చరీ ఉపకరణాలను అమరావతి బోటింగ్ క్లబ్ ప్రతినిధులు కలెక్టర్ లక్ష్మీశ చేతులమీదుగా అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మనదగ్గర ప్రతిభ ఉన్న విలువిద్య క్రీడాకారులు ఎంతోమంది ఉన్నారని.. వారికి మరింత నాణ్యమైన శిక్షణ అందిస్తే



ఒలింపిక్‌తో పాటు వివిధ అంతర్జాతీయస్థాయి పోటీల్లోనూ రాణించే సత్తా ఉందన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న పీ4 విధానాన్ని స్ఫూర్తిగా తీసుకొని వోల్గా ఆర్చరీ అకాడమీకి అమరావతి బోటింగ్ క్లబ్ మార్గదర్శిగా సహాయం అందించినట్లు తెలిపారు. ఆర్చరీ అకాడమీ ఎలాంటి లాభాపేక్ష లేకుండా శిక్షణ అందిస్తూ మట్టిలోని మాణిక్యాలను వెలికితీస్తోందని.. ఈ నేపథ్యంలో బంగారు కుటుంబమైన అకాడమీకి సహాయమందించేందుకు బోటింగ్ క్లబ్ ముందుకొచ్చినట్లు కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.కార్యక్రమంలో అమరావతి బోటింగ్ క్లబ్ (ఏబీసీ) సీఈవో తరుణ్ కాకాని, వోల్గా ఆర్చరీ అకాడమీ చీఫ్ కోచ్ చెరుకూరి సత్యనారాయణ, ఆర్చరీ నేషనల్ కమిటీ సభ్యులు బీవీ రమణ, జిల్లా ట్రెజరర్ జి.ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడులు రద్దు చేయాల్సిందే - కేంద్ర కార్మిక సంఘాలు

### 26వేలు వేతనం లేనిదే రోజు గడవని పరిస్థితిలో ధరలు

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ




కార్మికుల మెడకు ఉరితాడైన నాలుగు లేబర్ కోడులు రద్దు చేయాలని, ఏ రంగంలో పనిచేసే కార్మికునికైనా కనీసం 26,000 చెల్లించాలని, కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేసి రెగ్యులరైజేషన్ చేయాలని, అంగన్వాడీ, ఆశ, మిడ్ డే మిల్, యనిమేటర్లు వంటి స్కీం వర్కర్ల అందరిని నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, రైతుల పంటల గిట్టుబాటు ధర చట్టం చేయాలని, ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు పెంచి రోజు వేతనం 600 చెల్లించాలని కోరుతూ కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కాకినాడ కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాని ఉద్దేశిస్తూ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే వెంకటేశ్వర్లు, ఐఎన్టీయూసీ ఏపీ అండ్ తెలంగాణ ఆర్గనైజింగ్ సెక్రటరీ తాళ్లూరు రాజు మాట్లాడుతూ,మోడీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కొడులు పరిశ్రమల యాజమాన్యాలకు, కార్పొరేట్లకు, మోడీ ప్రియ మిత్రులకు లాభదాయకమని, దేశంలో కష్టించి పనిచేసే 90 శాతం మంది ప్రజాలైన కార్మిక వర్గానికి, ఉద్యోగులకు, అసంఘటితరంగ కార్మికులకు ఉరితాడు వంటివని విమర్శించారు. ఇవి అమలులోకి వస్తే ఇప్పటి వరకు కార్మికుల హక్కులైన పర్మినెంట్, బోనస్, పిఎఫ్, ఈఎస్ఐ, గ్రాడ్యుటి, ప్రమాద నష్టపరిహార చెల్లింపు, సమాన పనికి సమాన వేతనం, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రద్దు చేయడబతాయని తెలిపారు. బ్రిటిష్ పాలన రోజులో బానిసబ్రతుకులు తిరిగి రాబోతున్నాయని కార్మిక వర్గాన్ని హెచ్చరించారు. కావున కేంద్రంలో ఉన్న 11 కార్మిక సంఘాలు ఉమ్మడిగా జూలై 9వ తేదీన దేశవ్యాప్తంగా సమ్మె చేసి ఈ నాలుగు లేబర్ కోట్లు రద్దు చేయించుకోవాలని ఉద్యోగులకు కార్మికులకు పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా కార్మికులకు లభించిన హక్కులను సైతం రద్దు చేస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి మలకారమణ, నగర కోకన్వీనర్ పలివెల వీరబాబు, జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు మేడిశెట్టి వెంకటరమణ, టి రాజా, ఏపీ మెడికల్ రిప్రజెంటేటివ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చివుకుల వెంకట్రావు, ఆశా వర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శి భారతి, ఆటో వర్కర్స్ యూనియన్ ప్రకాశరావు, పెంక్షనర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సత్తిరాజు, వివోఏ జిల్లా ఉపాధ్యక్షురాలు రాణి తదితరులు పాల్గొన్నారు.

## షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టంకు ప్రజా ప్రతినిధుల నిరాహార దీక్ష



ప్రజాభూమి,బుట్టాయగూడెం.

షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం చేయాలని కోరుతూ ఆదివాసి జె ఎ సి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలో మండలానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. బుట్టాయిగూడెం తహసిల్దార్ కార్యాలయం చేపట్టిన నిరాహార దీక్షలు మంగళవారం ఆరవ రోజుకు చేరాయి. ఈ 6వ రోజు రిలే నిరాహార దీక్షలను భారత ఆదివాసి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోదెం ముక్కయ్య ప్రారంభించారు. ఈ దీక్షలో బుట్టాయిగూడెం మండలం ఎంపీటీసీలు తెల్లం రమణ,గాలి దుర్గారావు, గుగులోతు మోహన్ రావు (వైస్ ఎంపీపీ), కొవ్వాసు గోవిందరాజు, కుంజా గంగులు ( సర్పంచ్), కారం రాఘవ, పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మికుల పట్ల నిర్లక్ష్య ధోరణి తగదు

ప్రజాభూమి, బుట్టాయగూడెం.



వ్యవసాయ కార్మికుల పట్ల ప్రభుత్వానికి నిర్లక్ష్య ధోరణి తగదని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం. నాగమణి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తామా ముత్యాలమ్మ అన్నారు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుట్టాయగూడెం ఎంపిడిఓ కార్యాలయం వద్ద మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఎంపీడీవో జ్యోతికి సమస్యలతో కూడిన వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా నాగమణి, ముత్యాలమ్మ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కార్మికులు, వ్యవసాయ కార్మికుల పట్ల అత్యంత నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తూ ఉందని అన్నారు. ఉపాధి కార్మికులకు అనేక నెలలుగా ఉపాధి బకాయిలు ఉన్నాయని, వారికి పని ప్రదేశాల్లో ఎటువంటి మౌలిక సదుపాయాలు కల్పించడం లేదని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఉపాధి హామీ పథకానికి బడ్జెట్ పెంచాలని, జాబ్ కార్డు ఉన్న ప్రతి వ్యక్తికి 200 రోజులు పని దినాలు కల్పించాలని, రోజు ఆరు వందల వేతనం ఇవ్వాలని, ప్రమాదవశాత్తు ఎవరైనా మరణిస్తే నష్టపరిహారం అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పని ప్రదేశంలోనే మెడికల్ కిట్ ఏర్పాటు చేయాలని అన్నారు. కార్మిక చట్టాలను మార్పు చేస్తూ చేసిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని, స్కీం వర్కర్లకు కనీస వేతనం అమలు చేయాలని, కార్మిక చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. జులై 9వ తేదీన జరగబోయే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు తెల్లం రామకృష్ణ, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అందుగుల ఫ్రాన్సిస్, వెట్టి వీరయ్య, బుల్లెమ్మ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 3 ను పునరుద్ధరించాలి.ఎఐకెఎంఎస్

ప్రజాభూమి,బుట్టాయగూడెం




ఏజెన్సీ ప్రాంతంలో జీవో నెంబర్ 3 ను పునరుద్ధరించాలని, ఐటీడీఏ పరిధిలో ప్రత్యేక డిఎస్సీను విడుదల చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం లంకపాకల, అలివేర లలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా కమిటీ సభ్యుడు కారం రాఘవ మాట్లాడుతూఎన్నికల ప్రచారంలో కూటమీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జీవో నెంబర్ 3 ను పునరుద్ధరుస్తామని చట్టం చేస్తామని హామీ ఇచ్చారన్నారు. కానీ నేడు అధికారం వచ్చి ఏడాది పూర్తవుతున్నప్పటికీ ఎన్నికలలో ఆదివాసులకు ఇచ్చిన హామీనీ నెరవేర్చలేదని విమర్శించారు. దీనివలన ఆదివాసులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన చట్టాలను పటిష్టంగా అమలు పరచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షుడు బన్నే వినోద్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే గిరిజన సలహా మండలిని ఏర్పాటు చేయాలని, గిరిజన చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని, గత ప్రభుత్వ హయాంలో సుప్రీంకోర్టు రద్దుచేసిన జీవో నెంబర్ 3 ను పునరుద్ధరించాలని, చట్టం చేయాలని, ఏజెన్సీ ప్రాంతం ఐ టి డి ఏ పరిధిలో ఉపాధ్యాయ పోస్టులకు ప్రత్యేక డిఎస్సి ని విడుదల చేయాలని , ఐటీడీఏ పరిధిలో ఖాళీగా ఉన్న బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అలివేరు సర్పంచ్ కారం లక్ష్మి, ఉప సర్పంచ్ చింతల కృష్ణ, గోగుల పండు, చింతల మహేష్, గోగుల పద్మ, జి .సురేష్, గోగుల ధర్మరాజు, గోగుల రమేష్, చింతల చెల్లమ్మ తదితర ఆదివాసి పాల్గొన్నారు.

## వైసిపి కాకినాడ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగాదలే చిట్టిబాబు

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



ప్రత్తిపాడు మండలం పెద్ద శంకర్లపూడి గ్రామానికి చెందిన వైసిపి నేత,అన్నవరం పాలకమండలి సభ్యులు దలే చిట్టిబాబుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీలో స్థానం కల్పించారు.రాష్ట్ర వైసిపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డి ఆదేశాలతో జిల్లా అధ్యక్షులు దాడిశెట్టి రాజా,మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం,నియోజకవర్గ ఇన్చార్జ్ ముద్రగడ గిరి సూచనలతో కాకినాడ జిల్లా కార్యదర్శిగా ఆర్గనైజింగ్ చిట్టిబాబును నియమించారు.ఈ సందర్భంగా చిట్టిబాబుకు పలువురు నేతలు,అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ నాపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన జిల్లాపార్టీ అధ్యక్షులు దాడిశెట్టి రాజాకు,మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం మరియు నియోజకవర్గ ఇన్చార్జ్ ముద్రగడ గిరికి కృతజ్ఞతలు తెలిపారు.వైసీపీ పార్టీ, నాయకుల సూచనలతో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

## రేషన్, గ్యాస్ ఏజెన్సీస్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించినతూర్పుగోదావరి జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

పౌర సేవలు అందించే క్రమంలో ఫిర్యాదులు లేకుండా మెరుగ్గా పౌర సేవలు అందించాలని, ప్రజా పంపిణి వ్యవస్థ , గ్యాస్ సిలిండర్ డెలివరీ విధానంలో ప్రభుత్వ మార్గదర్శకాలు ఖచ్చితంగా కలిగి ఉండాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు స్పష్టం చేశారు.మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో చౌక ధరల దుకాణాల, గ్యాస్ ఏజెన్సీస్ డీలర్లు, సిలిండర్ డెలివరీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు మాట్లాడుతూ, పౌర సేవలు అందించే క్రమంలో ఐ వి ఆర్ ఎస్ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించి, ప్రజలకు సంతృప్తి స్థాయి లో ఆయా సేవలు అందించే క్రమంలో పనితీరుని పర్యవేక్షణ చెయ్యడం జరుగుతోందన్నారు. నిత్యవసర సరుకులు పంపిణీ చేసే సమయంలో వినియోగదారులకు ఇబ్బందులూ లేకుండా చూడాలని స్పష్టం చేశారు. సరుకుల పంపిణీ విషయంలో ఎటువంటి అదనపు వసూళ్లు చెయ్యరదన్నారు. ఎమ్ యూ డి వాహనం ద్వారా ఇంటి దగ్గర సరుకుల పంపిణీ చేసే సమయంలో ముందస్తుగా సమాచారం అందించాలని కోరారు.

ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం కింద ప్రభుత్వం అర్హత కలిగిన లబ్దిదారులకు సిలిండర్లు ఏడాదికి మూడు సిలిండర్లు అందచెయ్యడం జరుగుతుందని జేసి చిన్న రాముడు పేర్కొన్నారు. అదే విధంగా సాధారణంగా ఇంటి వద్దనే సిలిండర్లు అందచేసే ప్రక్రియలో అధిక మొత్తంలో వసూళ్లు చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్న దృష్ట్యా అటువంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని జేసి తెలియ చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి నిబంధనలు పాటించాలని కోరారు. ఉచిత గ్యాస్ సిలిండర్ డెలివరీ విధానంలో అక్కడక్కడ కొన్ని ఫిర్యాదులు వస్తున్న విషయం ఈ సందర్భంగా జెసి తెలియ చేశారు. పౌర సేవలు పై ఐ వి ఆర్ ఎస్ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించనున్నట్లు తెలిపారు. అధికారులకు కూడా అటువంటి ఫిర్యాదులు వస్తున్న డేటా ఇవ్వడం జరిగిందని, క్షేత్ర స్థాయిలో తనిఖీలు సందర్భంగా ఆయా ఫిర్యాదుదారులతో నేరుగా కలిసి వివరాలు తెలుసుకోవడం తప్పనిసరి అని ఆదేశాలు జారీ చేశామన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ ఎమ్ వి సాయి ప్రసాద్, ఏ వో శ్రీనివాస్ , రేషన్ షాప్, చౌక ధరల దుకాణాల డీలర్లు, గ్యాస్ సిలిండర్ డెలివరీ బాయ్స్, రెవెన్యూ, పౌర సరఫరాల సిబ్బంది పాల్గొన్నారు.

## వేసవి సెలవలు నేపథ్యంలో తల్లి దండ్రులు పిల్లల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలి

### పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

ప్రజాభూమి, జీలుగుమిల్లి



ఏలూరు జిల్లా వ్యాప్తంగా ఇటీవలే జరిగిన పలు సంఘటనల్లో ప్రాణాలు కోల్పోయిన వారి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నట్లు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు.వేసవి సెలవులు నేపథ్యం లో విహార యాత్రలకు అలాగే పలు ప్రాంతాలు సందర్శనలకు వెళ్ళేటప్పుడు తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల సరైన జాగ్రత్తలు తీసుకొని వారి కదలికలను గమనిస్తూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.ఇటీవలే జిల్లా వ్యాప్తంగా వేరు వేరు సంఘటనలలో నిర్లక్ష్యం గా ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 20 మంది కి చేరడం బాధాకరం అని,ముందస్తుగా వారిపట్ల బాధ్యతగా వ్యవహరించి ఉంటె ప్రాణ నష్టం తీవ్రత తగ్గేదని,కొన్ని రోజుల క్రితం బుట్టాయిగూడెం మండలం దొరమామిడి అలివేరు ప్రాజెక్టు లో ప్రమాదవుసాత్తు ఇద్దరు చిన్నారులు మృతి చెందిన ఘటన కలచి వేసిందని అన్నారు. ముందుగానే మెలుకువగా ఉండి పిల్లలు కదలికలు గమనించాలని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రతి తల్లి దండ్రలకు విజ్ఞప్తి చేశారు.

## లేబర్ కోడ్లను రద్దు చేసే వరకు పోరాటం ఆగదు.

భీమవరం ప్రజా భూమి




ఉద్యోగ కార్మికులకు హాని చేసే లేబర్ కోడ్లు రద్దు అయ్యే వరకు పోరాటం ఆగదని కార్మిక కర్షక సంఘాలు హెచ్చరించాయి. ఈ సందర్భంగా మంగళవారం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి వాసుదేవరావు మాట్లాడుతూ ఉగ్రవాద చర్యలను నిరసిస్తూ కార్మిక సంఘాలు తలపెట్టిన ఈరోజు జరగాల్సిన సమ్మెను కేంద్ర కార్మిక సంఘాలు వాయిదా వేశాయని జూలై 9వ తేదీన దేశవ్యాప్తంగా సమ్మె జరపాలని నిర్ణయించాయని అన్నారు. దేశంలో కష్టజీవులు కార్మికులు ఉద్యోగులపై మోడీ ప్రభుత్వం యుద్ధం ప్రకటించిందని దానిని లేబర్ కోడ్లు రూపంలో ప్రజలపై రుద్దుతుందని అన్నారు. సంఘాలు పెట్టుకోవడంలో కనీస వేతనాలు సాధించుకోవడంలో పని భద్రతను తెచ్చుకోవడంలో ఉన్న చట్టాలను రద్దుచేసి లేబర్ కోడ్లను తేవడం దుర్మార్గమని అన్నారు. కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా రూపొందించిన లేబర్ కోడ్లు రద్దయితే తప్ప సమస్య పరిష్కారం కాదని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కం శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం రైతులు వ్యవసాయ కార్మికులు ఉద్యోగులు కార్మికులు అన్ని తరగతుల ప్రజానీకాన్ని మోసం చేస్తుందని అన్నారు. రైతులకు పండించిన పంటకు గిట్టుబాటు ధరకు చట్టం చేస్తామని వాగ్దానం చేసి అమలు చేయలేదని అన్నారు. నల్ల చట్టాలను వెనక్కి తీసుకుంటున్నామని చాప కింద నీరులా అమలు చేసే ప్రయత్నం చేస్తుందని అన్నారు. ధరలు తగ్గిస్తామని చెప్పి తగ్గించకుండా మాయ మాటలు చెబుతుందని అన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా జూలై 9వ తేదీన దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో అన్ని తరగతుల ప్రజానీకం పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. సిఐటియు నాయకులు ఇంజేటి శ్రీనివాస్ ఎం ఆంజనేయులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు చెల్లబోయిన వెంకటేశ్వరరావు దేగల నాగేశ్వరరావు కలి పిండి సత్యనారాయణ, కురిటి సోమేశ్వరరావు తదితరులు నాయకత్వం వహించారు.

## కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

ప్రజాభూమి,బుట్టాయగూడెం.




హక్కులపై దాడి చేస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యోగులు, కార్మికులు ఉద్యమించాలని ఐ ఎఫ్ టి యు రాష్ట్ర సహాయ కార్యదర్శి కెవి రమణ పిలుపునిచ్చారు.మే 20న నిర్వహించవలసిన సార్వత్రిక సమ్మెను దేశంలో ఉన్న యుద్ధ పరిస్థితులు దృష్ట్యా జూలై 9 కి కేంద్ర కార్మిక సంఘాలు వాయిదా వేసాయని, మే 20 కేంద్రం అనుసరిస్తున్న ఉద్యోగ కార్మిక వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్తంగా నిరసన దినం పాటించాలని ఐ ఎఫ్ టి యు జాతీయ కమిటీ పిలుపుమేరకు జంగారెడ్డిగూడెం మార్కెట్ యార్డులో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా కెవి. రమణ మాట్లాడుతూ కేంద్రం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లతో చాలా ప్రమాదకరమైన పరిస్థితులను ఉద్యోగ, కార్మికవర్గాలు ఎదుర్కోబోతున్నాయని అన్నారు. శాశ్వత ఉద్యోగాలు అంటూ లేకుండా చేస్తూ, కాంట్రాక్ట్ బేసిక్ మీద రెండు మూడు సంవత్సరాలు నియమించుకొని, ఆ తర్వాత ఆ ప్రభుత్వానికి నమ్మిన బంటుగా ఉంటేనే ఉద్యోగం కొనసాగిస్తారని లేకపోతే తీసివేసే అవకాశం ఆ లేబర్ కోడ్లు చట్టం లో తీసుకు వచ్చారని తెలిపారు. కార్మికులకు కూడా ఇదే విధానాన్ని ఆ చట్టం నిర్దేశిస్తుందని చెప్పారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి లేబర్ కోడ్లు ఉపసహరించాలని, కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను, అమలు చేయాలని అన్నారు. పని హక్కుని, ఉపాధి హక్కుని ఉద్యోగ భద్రతను లేకుండా చేస్తున్న ఈ చట్టానికి వ్యతిరేకంగా దేశ ప్రజలు నిరసన వ్యక్తం చేయాలని, జులై 9న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు డివిజన్ కార్యదర్శి మంచిలి రాజు, పొడి దోలు దుర్గారావు, గంపల వెంకటేష్, ముప్పిడి గంగారాం, ఎడ్లపల్లి చిన్న శ్రీను, గెద్దం నాగేంద్ర, ఎడ్లపల్లి ఏసు, సిరిబత్తుల యేసు, కట్టా బాలాజీ, కొలకలూరి రాజు, ముప్పిడి దుర్గాప్రసాద్, ముప్పిడి చిన్న వెంకటేష్, నంబూరి వెంకటేష్, గంపల వెంకటేష్, పాల్గొన్నారు.

## గోదావరి ముంపు గ్రామాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలి

**జిల్లా మహాసభను జయప్రదం చేయండి .**

**సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య**

ప్రజాభూమి, వేలేరుపాడు





గోదావరి వరదలు దృష్టిలో ఉంచుకొని ముంపు గ్రామాల్లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మండలంలోని ఇప్పలగుంపు, ఉదయ నగర్, పూచిరాల, పాత పూచిరాల శాఖ సమావేశాలు ఆయా గ్రామాల్లో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గోదావరి వరదల సమయం ఆసన్నమైందన్నారు. గతంలో వరదలు ముంపు గ్రామాల్లో ప్రజలకు తీవ్రంగా నష్టం చేకూర్చాయన్నారు.. కట్టుబట్టలతో రోడ్డున పడ్డ సందర్భాలు ఉన్నాయన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వెంటనే స్పందించి, వారికి త్వరితగతిన పునరావాసం కల్పించి శాశ్వత పరిష్కారం చూపించాలన్నారు. పోడు వ్యవసాయం నమ్ముకుని జీవిస్తున్న ఆదివాసీలకు ఆయా భూములకు పట్టాలు ఇవ్వాలన్నారు. వాటిపై ఆధారపడిన వారికి హక్కుదారు పత్రాలు లేకపోవడం వలన ప్రభుత్వం అందించే సబ్సిడీ విత్తనాలు, ఎరువులు ఇతర వ్యవసాయం సంబంధించినవి వారికి అందటం లేదన్నారు. పదేపదే కార్యాలయాల చుట్టూ తిరిగి దరఖాస్తు చేసుకున్న పట్టించుకోవటం లేదని వాపోయారు. వ్యవసాయ ఆధారమైన మండలానికి పెద్దవాగు ప్రాజెక్టు ఎంతో అవసరమైందన్నారు. పెద్దవాగు ప్రాజెక్టు మరమత్తు పనులు వెంటనే చేపట్టాలన్నారు. ప్రాజెక్టు తగ్గిపోవడం వలన రైతులు గత ఏడాది తీవ్రంగా నష్టపోయారని ఈ ఏడాది ఆ పరిస్థితి రాకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవా లన్నారు. ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

**జిల్లా మహాసభ జయప్రదం చేయండి :** జూలై 5, 6, 7న చింతలపూడి లో నిర్వహించే జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అన్ని గ్రామాల్లో ప్రచారం చేసి జిల్లా మహాసభకు మండలం నుండి వందల సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయి నాయకులు వచ్చే ఆ మహాసభలో భవిష్యత్ కార్యచరణ రూపకల్పన జరుగుతుందన్నారు. ఈ సమావేశాల్లో రాష్ట్ర సమితి సభ్యులు ఎండి మునీర్, జిల్లా కార్యవర్గ సభ్యులు సన్నేపల్లి సాయిబాబు, కారం దారయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు పిట్టా ప్రసాద్, వేలేరుపాడు, జంగారెడ్డిగూడెం మండల కార్యదర్శులు బాడిశ రాము, రమణ రాజు, జిల్లా కౌన్సిల్ సభ్యులు పిట్టా వీరయ్య, బంధం నాగేశ్వరరావు, వంజం రాము, మడకం విజయ్, భీమరాజు, మడకం దేశమ్మ, బంధం చుక్కమ్మ, గంగాదేవి, బంధం జ్యోతి తదితరులు పాల్గొన్నారు.





## కిర్లంపూడి ఎస్సై జి సతీష్ కుమార్ సేవలు ప్రశంసనీయం

### పెద్దాపురం డిఎస్పి శ్రీహరిరాజు,జగ్గంపేట సిఐ వై ఆర్ కే శ్రీనివాస్

ప్రజా భూమి కిర్లంపూడి

కిర్లంపూడి ఎస్సై జి.సతీష్ కుమార్ సేవలు అభినందనీయమని పెద్దాపురం డిఎస్పి శ్రీహరిరాజు, జగ్గంపేట సిఐ వై ఆర్ కె శ్రీనివాసరావు మంగళవారం అన్నారు.గత నాలుగు నెలలుగా స్టేషన్ కు వచ్చిన కేసులను త్వరితగతిన పరిష్కరించడమే కాకుండా,జిల్లాలోనే అతి తక్కువ కేసుల నమోదు అయిన పోలీస్ స్టేషన్ గా గుర్తింపు రావడానికి కృషి చేసిన కిర్లంపూడి ఎస్సై జి.సతీష్ తో పాటు,స్టేషన్ రైటర్ ఎన్.వి రమణతో పాటు పలువురు స్టేషన్ సిబ్బందిని జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాల మేరకు మంగళవారం పెద్దాపురం డిఎస్పి శ్రీహరిరాజు,జగ్గంపేట సిఐ వై ఆర్ కె శ్రీనివాస్ సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా డిఎస్పి శ్రీహరిరాజు మాట్లాడుతూ గత నాలుగు నెలల కాలంలో ఎస్సై జి.సతీష్ కుమార్ తో పాటు స్టేషన్ సిబ్బంది మండలంలో శాంతి భద్రతలను పరిరక్షించడమే కాకుండా స్టేషన్ కు వచ్చిన కేసులను సత్వరమే పరిష్కరించి అతి తక్కువ కేసులు నమోదు కావడానికి కృషి చేయడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో రైటర్ ఎన్ వి. రమణ,డబ్బా రైటర్ ఏవి.సుబ్బిరెడ్డి,కంప్యూటర్ ఆపరేటర్ కె.శ్రీనివాస్ దొర,కోర్ట్ కానిస్టేబుల్ రాజాబాబు,కృపా,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## జిసిసి సీనియర్ అసిస్టెంట్ గా వెట్టి సింగమ్మ.

ప్రజాభూమి,బుట్టాయగూడెం.

కోట రామచంద్రపురం గిరిజన సహకార సంస్థ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ గా వెట్టి సింగమ్మ నియమితులయ్యారు. ఈమె ఇప్పటివరకు రంపచోడవరం జిసిసి, డివిజనల్ మేనేజర్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్గా విధులు నిర్వహించారు. పదోన్నతులలో భాగంగా సింగమ్మకు కోట రామచంద్రపురం జిసిసి సీనియర్ అసిస్టెంట్ గా పదోన్నతి లభించడంతో, ఆమె ఇక్కడ బాధ్యతలు చేపట్టారు. సీనియర్ అసిస్టెంట్ గా బాధ్యతలు స్వీకరించిన సింగమ్మను పలువురు అభినందించారు.

# సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా

ప్రజా భూమి గండేపల్లి.




గండేపల్లి తహశీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో తమ కోర్కెలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని ధర్నా నిర్వహించి తహసీల్దార్ బి.శ్రీనివాస్ కి వినతి పత్రం అందించారు. అనంతరం సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఈ కార్యక్రమానికి సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరుబండి చంద్రావతి హాజరై మాట్లాడుతూ కార్మికులకు నష్టదాయకమైన 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని. కార్మికులు కి సంక్షేమ పథకాలు అందచేయాలని, స్కీం వర్కర్స్ ని ప్రభుత్వ ఉద్యోగులు గా గుర్తించాలని.కాంట్రాక్టు కార్మికుల ను రెగ్యులర్ చేయాలని.ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటీకరణ ఆపాలని .అన్ని రంగాల కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీటి సాధనకోసం జులై 9 న దేశవ్యాప్తంగా అన్ని రంగాల కార్మికులు సమ్మె లోకి వెళ్తున్నామని అన్నారు. ఈ ధర్నా లో సీఐటీయూ మండల కార్యదర్శి నొక్కు లలిత ఆశా నాయకులు శాంతి. విష్ణు లక్ష్మీ అంగన్వాడీ నాయకులు వై.వి రాజేశ్వరి.అర్జున తదితరులు పాల్గొన్నారు.

# హిందూ సమాజ స్థాపనే ఆర్ఎస్ఎస్ లక్ష్యం
## వీరభద్ర రాజు అడపా రమణ

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఆరోగ్యవంతమైన జీవితానికి యోగ ఆసనాలు ప్రాణాయము వంటి వాటి వల్ల మనిషి ఆరోగ్యంవంతమైన జీవితాన్ని పొందగలరని ఆర్ఎస్ఎస్ నేతలు గత మూడు రోజుల నుండి స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో నిర్వహించిన శిక్షణ తరగతులు ముగింపు సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు. హిందూ సమాజ స్థాపన కోసం భారతదేశంలో 99 సంవత్సరాలుగా ఆర్ఎస్ఎస్ పనిచేస్తుందని వచ్చే ఆర్థిక సంవత్సరానికి నూరేళ్లు పూర్తవుతున్న సందర్భంగా భారతదేశంలోని అన్ని నియోజకవర్గాలలో మూడు రోజులపాటు శిక్షణ కార్యక్రమాన్ని ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రత్తిపాడు జగ్గంపేట మండలాలకు చెందిన 14 గ్రామాల నుండి 56 మంది హాజరై శిక్షణ పొందాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏనుగు సుబ్రహ్మణ్యం ఆర్ కృష్ణారావు జగదీష్ మురళి ఆర్ఎస్ఎస్ విభాగ అధికారులు వీరభద్ర రాజు అడపా రమణ జిల్లా అధికారులు రవిశంకర్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# జగ్గంపేటలో ఘనంగా సినీనటుడు యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు వేడుకలు

ప్రజా భూమి జగ్గంపేట




జగ్గంపేట లో ఘనంగా ప్రముఖ సినీ నటులు యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు వేడుకలు అభిమానులు ఘనంగా నిర్వహించారు. ముందుగా జగ్గంపేట నాగేశ్వర థియేటర్ లో యమదొంగ వేడుకలో పాల్గొని సినిమా చూసి థియేటర్ నుండిఅభిమానులందరూ కలిసి తీన్మార్ డాన్స్ లతో జగ్గంపేట సెంటర్ చేరుకున్నారు. అక్కడ అభిమానులు భారీ కేక్ ఏర్పాటుచేసి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ యువ నాయకులు, జూనియర్ ఎన్టీఆర్ వీరాభిమాని పాలచర్ల నాగేంద్ర చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ 42వ పుట్టినరోజు

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగ్గంపేట మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరిశెట్టి భద్రం ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి కేకులు, స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మారిశెట్టి భద్రం మాట్లాడుతూ జగ్గంపేటలో జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు చేస్తున్న సేవలను కొనియాడారు. బోరున వర్షం కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా తమ అభిమానాన్ని చాటుకున్నారని భద్రం అన్నారు. నాగేంద్ర చౌదరి మాట్లాడుతూ జూనియర్ ఎన్టీఆర్ మరింత ఉన్నత స్థాయికి వెళ్లాలని ఇంకా ఎన్నో మంచి హిట్ సినిమాలు తీయాలని కోరారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన చేస్తున్న సేవలను స్ఫూర్తిగాఅభిమాన సంఘాలన్నీ కలిసి అయిన బాటలోనే సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు పీలా మణికంఠ, గద్దె కిషోర్, అల్లు సాయిరాం, సందక ప్రసాద్, మైపాల సుధా, దయాసాగర్, రాజేష్, శ్రీదేవి స్వీట్ స్టాల్ జగదీష్ అధిక సంఖ్యలో జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు

# ఆశా వర్కర్ల డిమాండ్లను నెరవేర్చాలంటూ ర్యాలీ

ప్రజా భూమి జగ్గంపేట



రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న ఆశా వర్కర్లు తమకు సరైన న్యాయం చేస్తూ వారికి అనుసానందంగా డిమాండ్లను నెరవేర్చాలని సిహెచ్ మంగ ఆధ్వ ర్యంలో ఆశ వర్కర్లుర్యాలీ మంగళ వారం నిర్వహించారు. జగ్గంపేట మండలంలోని రాజపూడి లో నిర్వ హించిన ర్యాలీ అనంతరం డిమాండ్ లైన లేబర్ కోడ్ను రద్దు చేయాలని ఆశా వర్కర్లను పర్మినెంట్ చేయాలని వారు కోరారు. అలాగే కనీస వేతనాలు సమ కూర్చాలని జాబ్స్ ప్రభుత్వమే భర్తీ చేయాలన్నారు. ప్రతి మీటింగుకు సంబంధించి టి ఏ డి ఏ లు ఇస్తూ ఆశా వర్కర్లకు సంబంధించిన పనులే చేయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# ప్రత్తిపాడు నియోజకవర్గం పెదమల్లాపురాన్ని ప్రత్యేక గిరిజన మండలంగా ప్రకటించాలి

**విజ్ఞప్తి చేసినకాకినాడ జిల్లా బిజెపి పూర్వ అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్, ఉపాధ్యక్షుడు ఉమ్మడి వెంకట్రావు**

**రాష్ట్ర ఎస్టీ సెల్ కమిషన్ చైర్మన్ గొల్లి బజిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన బిజెపి శ్రేణులు**

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



రాష్ట్ర ఎస్టి సెల్ కమీషన్ కమిటీ చైర్మన్ చోళ్ళ బుచ్చి రెడ్డి ని కాకినాడలో మర్యాదపూర్వకం గా కలిసిన శు భాకాంక్షలు తెలిపిన భారతీయ జనతా పార్టీ కాకినాడ జిల్లా పూర్వ అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్ ,కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ వైస్ ప్రెసిడెంట్ ఉమ్మిడి వెంకట్రావు , కాకినాడ జిల్లా జెనరల్ సెక్రెటరీ ప్రత్తిపాడు నియోజకవర్గ బీజేపీ ఇంచార్జి మట్టా మంగ రాజు, జిల్లా భారతీయ జనతా పార్టీ వైస్ ప్రెసిడెంట్ కామినేని జయశ్రీ , రాంపచోడవరం బీజేపీ కన్వీనర్ ఈకబొల్లి కొండల దొర రెడ్డి భారతీయ జనతా పార్టీ నాయకులు గోకవరం రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపి ప్రత్తిపాడు నియోజకవర్గ లో పెదమల్లాపురం ను ప్రత్యేక ట్రైబుల్ మండలంలా ప్రకటించమని ప్రత్తిపాడు నియోజకవర్గ ట్రైబుల్స్ తరుపున కోరడం జరిగినది ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా ఎస్టి సెల్ చైర్మన్ కించి జోగిరాజు , ప్రత్తిపాడు మండల ఎస్టి సెల్ అధ్యక్షులు , దొంతంసెట్టి చంద్రశేఖర్ మరియు తదితరులు పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలుపియున్నారు .

# అన్నవరం టీ డి పి మినీ మహానాడు సందర్భంగా అంతా పసుపుమయం

**ప్రత్తిపాడు నియోజకవర్గం నలుమూలల నుండి తరలివచ్చిన పసుపు సైనికులు..**

**ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా**






ప్రజా భూమి ప్రతినిధి అన్నవరం.

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు శంఖవరం మండలం, అన్నవరం గ్రామంలో పార్టీ శ్రేణుల కోలాహలం మధ్య అంగరంగ వైభవంగా జరిగిన మినీ మహానాడు గౌరవ శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యనమల రామకృష్ణుడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ నియోజకవర్గ పరిశీలకులు మెట్ల రమణబాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా సభాధ్యక్షులు వరుపుల సత్య ప్రభ రాజా ప్రారంభోపన్యాసంతో మొదలైన సభ. అనంతరం నియోజకవర్గ నాయకులు 13 తీర్మానాలను ప్రతిపాదించారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ దివంగత నేత వరుపుల రాజా చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. అలాగే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి మరియు అమలు చేయబోయే పథకాల గురించి వివరించారు. చివరగా ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా మాట్లాడుతూ తాను పదవి చేపట్టిన తర్వాత ఇప్పటి వరకూ నియోజకవర్గంలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ సభలో ప్రతిపాదించిన తీర్మానాలను జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో జరిగే మహానాడు లో సమర్పిస్తామని తెలిపారు. సభ ఆద్యంతం స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మరియు దివంగత నేత వరుపుల రాజా నామస్మరణతో మారుమ్రోగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు భారీగా తరలి వచ్చి సభను విజయవంతం చేశారు.

# టీడీపీ తోనే బడుగు,బలహీన వర్గాలకు రాజ్యాధికారం

**అభివృద్ధి, సంక్షేమమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం**

**ఆగస్టు నాటికి హామీలన్నీ నెరవేరుస్తాం**

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం





కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో పిఠాపురం పట్టణంలో మున్సిపల్ కళ్యాణ్ మండపం లో ఈరోజు మినీ మహానాడు కార్యక్రమం 5000 మందితో మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ వర్మ నిర్వహించారు. ముందుగా కాశ్మీర్లో జరిగిన కాల్పుల్లో జవాన్లకు తెలుగుదేశం పార్టీ సంతాపం తెలియజేసింది. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ అల్లుమల్ విజయ్ కుమార్ స్టేట్ గొప్ప వెలమ కార్పొరేషన్ చైర్మన్ గణేష్ నల్ల శీను అల్లవరపు నగేష్ బర్లప్పారావు మడికి ప్రసాదు వాసిరెడ్డి దాసు పిఠాపురం నియోజకవర్గం ముఖ్య అతిథులుగా వేదిక మీద పాల్గొన్నారు.మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, ప్రతి పేదవాని కుటుంబానికి సంక్షేమ పథకాల అమలు చేయడమే తెలుగుదేశం లక్ష్యమని తెలుగుదేశం పార్టీ నీతి, నిబద్ధతకు క్రమశిక్షణకు మారుపేరన్నారు. తెలుగుదేశం పార్టీ పతాకావిష్కరణ చేసి అనంతరం స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిచారు. వర్మ గారు మాట్లాడుతూ పిఠాపురం నియోజకవర్గంలో పలు సమస్యలను ఈ మహానాడు కార్యక్రమంలో తీర్మానం చేయడం జరిగింది అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ భవిష్యత్తు రథసారథి ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ అభినందన తీర్మానం చేయడం జరిగింది అదేవిధంగా ఎత్తు ధర్మంలో సీటు కేటాయింపు సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకాన్ని తిరిగే ప్రారంభించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రైతంగం తరపున నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తామని అన్నారు. గత వైసిపి ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలపై అక్రమంగా నమోదు చేసిన కేసులు రద్దుచేసి విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా కోరడమైనది. ఈ సమావేశంలో పార్టీ కోసం, భవిష్యత్ లో తీసుకొనే సంక్షేమ కార్యక్రమాలు మైనారిటీ, వాణిజ్య, మహిళ, యువత, కార్మికుల సంక్షేమంపై, నిరుద్యోగ నిర్మూలన పై పలు తీర్మానాలు చేసి ఆమోదింప చేశారు.తొలుత జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ మాట్లాడుతూ..ప్రతి పేదవాడికి గూడు, గుడ్డ, నీడ, అందించాలని ఆశయంతో ఆనాడు స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని, పేద వర్గాల కోసం తెలుగుదేశం పార్టీ అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందని, ఆంధ్ర రాష్ట్ర ప్రజల కోసం నిరంతరం పరితపించే ఏకైక నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు. సభాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఎస్వీ ఎస్ఎన్ వర్మ మాట్లాడుతూ ప్రణాళిక బద్ధంగా నియోజకవర్గంఅభివృద్ధి చేస్తానని, అన్నారు.తెలుగు దేశం వ్యవస్థాపకులు అన్న ఎన్టీఆర్ ఆశయాలతో తెలుగుదేశం పార్టీ ముందుకు సాగుతుందని, కార్యకర్తల సంక్షేమం కృషి చేసే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని స్వర్గీయ నందమూరి తారకరామారావు జయంతిని పురస్కరించుకొని మే 27, 28, 29 తేదీలలో రాష్ట్ర మహానాడు నిర్వహించడం, నియోజకవర్గ మరియు జిల్లాస్థాయిలో మహానాడు నిర్వహించడం ఆనవాయితీ అని పేర్కొన్నారు. పేద వర్గాలకు పింఛన్ అమలు, కిలో రెండు రూపాయలకే బియ్యం వంటి సంక్షేమ పథకాలు అమలు చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, 45 సంవత్సరాల సుదీర్ఘకాలంలో ఎన్ని ఆటుపోట్లు ఎదుర్కొన్న పేద వర్గాల కోసం ఆలోచించే పార్టీ తెలుగుదేశం పార్టీ అని పేర్కొన్నారు. మహానాడు పిఠాపురం నియోజకవర్గంలో అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అమలు జరుగుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నవరం బస్టాండ్ లో జరిగిన చోరీ కేసును 24 గంటల్లో దొంగను పట్టుకున్న పోలీస్......

**దొంగ నుండి పది లక్షలు రికవరీ చేసిన పోలీస్....**

**పెద్దాపురం డిఎస్పి శ్రీహరి రాజు వెల్లడి**

ప్రజా భూమి ప్రతినిధి అన్నవరం.






తన స్నేహితుడు ద్వారా తుని లో ఉన్న ఇంటి స్థలాన్ని విక్రయించి 20 లక్షల రూపాయల లో 10 లక్షలు చెక్ రూపంగానూ మరో 10 లక్షలు క్యాష్ రూపంలో తీసుకొని వెళుతున్న గుంటూరుకు చెందిన బోడపాటి నాగేశ్వరరావు సోమవారం మధ్యాహ్నం 12 గంటల 27 నిమిషాలకు అన్నవరం బస్టాండ్లో దిగి మరో బస్సు ఎక్కేందుకు వెళుతుండగా గుర్తుతెలియని ఒక వ్యక్తి పదునైన చాకుతో అతని వద్ద ఉన్న బ్యాగును కత్తిరించి పది లక్షల రూపాయలను దొంగిలించినట్లు అన్నవరం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారని పెద్దాపురం డి.ఎస్.పి డి శ్రీహరి రాజు మీడియాకు మంగళవారం తెలిపారు. ఈ కేసుకు సంబంధించి పూర్వపరాలను తెలుసుకున్న కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆధ్వర్యంలో డిఎస్పి శ్రీహరి రాజు ప్రత్తిపాడు సిఐ బి సూర్య అప్పారావు పెద్దాపురం సిసిఎస్ ఇన్స్పెక్టర్ అంకబాబు నేతృత్వంలో నాలుగు పోలీస్ బృందాలుగా ఏర్పడి ముద్దాయిను 24 గంటల తిరగక ముందే దొంగ ని పట్టుకొని అరెస్టు చేసి ప్రత్తిపాడు కోర్టులో హాజరుపరచనున్నామని ఆయన తెలిపారు. ఈ సంఘటన సంబంధించి డిఎస్పి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సంఘటన జరిగిన వెంటనే గుంటూరు వాస్తవ్యుడు బోడపాటి నాగేశ్వరరావు ఫిర్యాదు మేరకు అన్నవరం పోలీస్ స్టేషన్ తక్షణం తనతోపాటు పెద్దాపురం సిసిఎస్ ఇన్స్పెక్టర్ అంకబాబు ప్రత్తిపాడు సిఐ సూర్య అప్పారావు తో పాటు వచ్చి అన్నవరం బస్టాండ్ వద్ద దర్యాప్తు ప్రారంభించి అనంతరం ఫిర్యాదు దాడిన బోడపాటి నాగేశ్వరావు తో మాట్లాడి వెంటనే పోలీసులను అప్రమత్తం చేశామన్నారు. ఈ నేపథ్యంలో విశాఖపట్నం కు చెందిన కంబాల శీను అనే వ్యక్తి అనుమానస్పదంగా హైవే ప్రక్కన ఉన్న మండపం సెంటర్ వద్ద బ్యాగ్ తో పరారీ ఎందుకు ప్రయత్నిస్తుండగా పోలీస్ బృందం అతన్ని పట్టుకొని మధ్య వత్తుల సమక్షంలో అతన్ని విచారించి అతని వద్ద ఉన్న బ్యాగ్ లో ఉన్న 10 లక్షల రూపాయలు స్వాధీనపరచుకొని అన్నవరం పోలీస్ స్టేషన్ తీసుకువచ్చినట్లుగా డి.ఎస్.పి శ్రీహరిరాజు వెల్లడించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన వెల్లడించారు ఈ కేసు ని 24 గంటల్లో చేదించిన పెద్దాపురం సిసిఎస్ ఇన్స్పెక్టర్ అంకబాబుని ఆయన సిబ్బంది అయినా ఏ ఎస్ ఐ బలరాం హెడ్ కానిస్టేబుల్ రాధాకృష్ణులను కాకినాడ జిల్లా కలెక్టర్ బిందు మాధవ్ అభినందనలు తెలిపారని పెద్దాపురం డిఎస్పి శ్రీహరిరాజు తెలిపారు.

# తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో జగ్గంపేటలో డొక్కా సీతమ్మ క్యాంటీన్

## పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో పేదలకు అన్న దానం

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట పట్టణం లో పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో ప్రతీ మంగళవారం జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ మరియు తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ ఉచిత క్యాంటీన్ ను నిర్వహిస్తున్నారు .ఈ డొక్కా సీతమ్మ క్యాంటీన్ ప్రతి మంగళవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం వరకు ఈ అన్నదానం జరుగుతుంది. గత సార్వత్రిక ఎన్నికలు అనంతరం పవన్ కళ్యాణ్ గారిని స్ఫూర్తిగా తీసుకుని తుమ్మలపల్లి రమేష్ నిర్విరామంగా జగ్గంపేటలో ఈ క్యాంటీన్ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని తుమ్మలపల్లి రమేష్ హాజరై అన్నదానాన్ని ప్రారంభించి పేదలకు వడ్డించారు అనంతరం జనసేన నాయకులు మాట్లడుతూ ఆకలి అన్నవారికి లేదు అనకుండా అన్నం పెట్టిన అన్నపూర్ణ డొక్కా సీతమ్మ పేరుతో రాష్ట్రంలో పవన్ కళ్యాణ్ గారు అనేక కార్యక్రమాలు నిర్వహించారని వారిని మా నాయకుడు తుమ్మలపల్లి రమేష్ స్ఫూర్తిగా తీసుకుని ఎన్నికల అనంతరం నుండి పేదలకు కడుపునిండా అన్నం పెట్టాలని ఉద్దేశంతో రమేష్ తన సొంత నిధులతో ఈ కాంటీన్ నిర్వహిస్తున్నారని , నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేటకు సదూర ప్రాంతాల నుంచి ప్రజలు పలు అవసరాల నిమిత్తం వస్తుంటారని అలాంటి వారు భోజనం కోసం ఇబ్బంది పడకూడదని రమేష్ ఈ క్యాంటీన్ ఏర్పాటు చేసినట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగంపేట నియోజకవర్గం జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిశ్చితార్థ వేడుకకు హాజరైన తుమ్మలపల్లి రమేష్

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట సాయిబాలాజీ ఫంక్షన్ హాల్ లో జరిగిన జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం బూరుగుపూడి గ్రామం టీడీపీ నాయకులు పాఠంశెట్టి తమ్మారావు గారి అమ్మాయి షర్మిల మరియు పెద్ది మనోజ్ నిశ్చితార్థ వేడుకకు హాజరై కాబోయే జంటను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. ఈ కార్యక్రమంలో మాదారపు వీరబాబు, కర్ణాకుల సూరిబాబు కురుమాళ్ళ నాగేశ్వరావు,కాయల శివ, కొలమూరి భద్ర, బుజ్జి, చిన్న ఇతరులు పాల్గొన్నారు.

## ఘనంగా సుంకులమ్మ జాతర-ప్రత్యేక పూజల్లో పాల్గొన్న దీపిక

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలోని శ్రీకంఠపురంలో వెలసిన సుంకులమ్మ దేవి జాతర మంగళవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం నుండి దేవాలయంలో అమ్మవారికి పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. సుంకులమ్మ అమ్మవారి మూలవిరాట్ విగ్రహాన్ని వివిధ రకాల పుష్పాలు, ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ పూజారుల మంత్రోచ్చారణలతో పూజలు చేశారు. మహా మంగళ హారతి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు. కాగా హిందూపురం నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త దీపికా వేణు రెడ్డి దేవాలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, వారి అనుగ్రహంతో సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు మహేష్ గౌడ్, సీనియర్ నాయకులు శ్రీరామ రెడ్డి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కవిత రెడ్డి, వార్డు ఇన్చార్జులు నాగరాజు, ఆయూబ్ బేగ్, సహారా బాను, పట్టణ కమిటీ సభ్యులు షేక్ బాబజాన్, వైఎస్ఆర్ సిపి నాయకులు జయ, మురళి, నవీన్ పాల్గొన్నారు.

## స్కిల్ హబ్ లో ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆధ్వర్యంలో జూన్ 1 వ తేదీ నుండి లికస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్ డొమెస్టిక్ నాన్ వాయిస్ కోర్సులో ఉచిత శిక్షణిస్తున్నట్లు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ హరీష్ బాబు, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి హరికృష్ణ తెలిపారు. పది తరగతి పాసై, ఇంటర్, డిగ్రీ (పాస్ / ఫెయిల్ ) చదివిన 18 నుండి 30 సంవత్సరాల లోపు నిరుద్యోగ యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. శిక్షణతో పాటు సర్టిఫికేట్, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు.మరిన్ని వివరాలకు స్కిల్ హబ్ కోఆర్డినేటర్ కే శివప్రసాద్‌ను 9676706976 సంప్రదించవచ్చున్నారు. అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.

## 26 నుండి సప్తగిరి లో ట్యాలీ పై వర్క్ షాప్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలోని సప్తగిరి కళాశాలలో ఈనెల 26వ తేదీ నుండి 28వ తేదీ వరకు మూడు రోజుల పాటు ట్యాలీపై వర్క్ షాప్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీనాథ్ రెడ్డి, పరిపాలన అధికారి గంగిరెడ్డి, రిసోర్స్ పర్సన్ విజయ్ కుమార్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం కళాశాలలో అందుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, కెరీర్ అకౌంట్స్, ఫైనాన్స్, టాక్సేషన్, కమ్యూనికేషన్ స్కిల్స్, కంప్యూటర్ బేసిక్స్ తో పాటు ట్యాలీపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణాంతరం హాజరైన అభ్యర్థులకు సర్టిఫికెట్లు అందజేస్తామన్నారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.

## ఘనంగా తెదేపా నేత నాగరాజు జన్మదిన వేడుకలు

### -శివాలయం, దేవాలయాల్లో ప్రత్యేక పూజలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం తెలుగుదేశం పార్టీ నేత, పట్టణ మాజీ అధ్యక్షులు గ్రీన్ పార్క్ నాగరాజు జన్మదిన వేడుకలు మంగళవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని త్యాగరాజ నగర్ లో వెలసిన ఉమానర్మదేశ్వర శివాలయంలో నాగరాజు, ఆయన సతీమణి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రావెళ్ళ లక్ష్మి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు వారిని ఘనంగా సన్మానించారు. అదేవిధంగా లేపాక్షి మండలం కంచిసముద్రం, మున్సిపల్ పరిధిలో పోచనపల్లి దేవాలయాల్లో నాగరాజు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ 4వార్డు ఇంచార్జ్ అశోక్ ఆధ్వర్యంలో ఆలయం ప్రాంగణంలో 57 కొబ్బరికాయలు కొట్టారు. కాగా నాగరాజు నివాసం వద్ద ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలకు నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శాలువాలు కప్పి సన్మానించి, బొకేలు అందజేసి, కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ నాగరాజుకు ఫోన్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శివాలయం సర్కిల్ వద్ద వార్డ్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ అశోక్, నాయకులు టపాసులు పేల్చి, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా కూటమి నేతలు, వివిధ శాఖల అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైయస్సార్సీపి క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా నాగేంద్ర కుమార్

ప్రజాభూమి, హిందూపురం టౌన్




హిందూపురం పట్టణానికి చెందిన ఏ.నాగేంద్ర కుమార్ వైఎస్ఆర్ సిపి క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ కేంద్ర కార్యాలయం నుండి ఆయనకు నియామక ఉత్తర్వులు అందాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ కార్యదర్శిగా నియమించడం పట్ల పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, స్థానిక పార్టీ నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి అందరూ సహకారంతో కృషి చేస్తానని నాగేంద్ర కుమార్ తెలిపారు. కాగా నాగేంద్ర కుమార్ వైకాపా క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా నియమిత్రం కావడం పట్ల లేకపోవడం ట్రస్ట్ ప్రతినిధి ఉదయ్ కుమార్ కుటుంబ సభ్యులు ఆయనకు శు భాకాంక్షలు తెలిపారు

## జిల్లా పోలీస్ శాఖకు విశిష్ట సేవలందించిన "సన్నీ"(జాగిలం) మృతి

### -పేలుడు పదార్థాలను గుర్తించడంలో నేర్పరి -పోలీస్ లాంఛనాల నడుమ ఖననం

ప్రజాభూమి ,కడప




జిల్లా పోలీస్ శాఖకు 2013 నుండి విశేష సేవలందించి 9 నెలల క్రిందట పదవీ విరమణ పొందిన 'సన్నీ' అనే పోలీస్ జాగిలం మంగళవారం వయో భారంతో సాధారణ మృతి చెందింది. జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ ఆదేశాలమేరకు ఆర్.ఐ టైటస్ జిల్లా పోలీస్ కార్యాలయంలో 'సన్నీ' పార్థివ దేహంపై పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా పోలీస్ శాఖకు సన్నీ సేవలు చిరస్మరణీయమని ఆర్.ఐ టైటస్ కొనియాడారు. జాగిలం మృతికి సంతాప సూచకంగా పోలీస్ అధికారులు, సిబ్బంది రెండు నిముషాలు మౌనం పాటించారు. లాబ్రడార్ జాతికి చెందిన సన్నీని (హ్యాండ్లర్ ఏ.ఆర్.పి.సి 2275) పలు వివి ఐ.పి ల బందోబస్తు విధులు, సి.ఎం బందోబస్తు విధులు, గోదావరి పుష్కరాలు, తిరుమల బ్రహ్మోత్సవాలలో సమర్థంగా విధులు నిర్వహించి పలువురి ప్రశంశలు పొందింది. అంతేకాకుండా అసెంబ్లీ బందోబస్తు విధుల్లో, ఎన్నికల ప్రకృతిలో బందోబస్తు విధుల్లో, కౌంటింగ్ సెంటర్ వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమర్థవంతంగా విధులు నిర్వహించి ఉన్నతాధికారుల ప్రశంశలు అందుకుంది

## సమస్యల ప్రస్తావనే లేని మండల సర్వసభ్య సమావేశం

### మూడేళ్లుగా మండల పరిషత్ కు వచ్చిన నిధులు ఎంత? రాతపూర్వకంగా తెలపాలని వైస్ ఎంపీపీ డిమాండ్.

ప్రజా భూమి,లేపాక్షి



మండల కేంద్రమైన లేపాక్షిలోని వెలుగు కార్యాలయంలో ఎంపీపీ వెంకటరత్నమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ, మండల పరిధిలోని గ్రామాల్లో నీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం ఎంపీడీవో నరసింహమూర్తి మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలను అధికారులు గ్రామాల్లో ప్రచారం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వ పథకాల పై సంబంధిత గ్రామాల్లో అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఏఈ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ప్రస్తుతం సబ్సిడీతో సోలార్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసుకొనేందుకు కేంద్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి శ్రీలత మాట్లాడుతూ, అన్నదాత సుఖీభవ పథకం అమలుకు అవసరమైన వేలిముద్రలను రైతులు సంబంధిత రైతు భరోసా కేంద్రాల్లో వేయాలని సూచించారు. అదేవిధంగా పశు వైద్యులు కిషోర్, ఏపీఎం జయచంద్ర, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ దివ్య, డాక్టర్ వెంకట చిరంజీవి తదితరులు ఆయా శాఖల్లో అభివృద్ధిని వివరించారు. అనంతరం మండల ఉపాధ్యక్షులు అంజన రెడ్డి, కంచి సముద్రం ఎంపీటీసీ నాగరాజు, కోడిపల్లి ఎంపీటీసీ గంగాధర్లు మాట్లాడుతూ, గత మూడు సంవత్సరాల్లో లేపాక్షి మండల పరిషత్ అభివృద్ధికి ఎన్ని నిధులు వచ్చాయి, ఏ ఏ గ్రామానికి ఏఏ పనులకు ఎంత నిధులు మంజూరు చేశారు. ప్రస్తుతం మిగిలిన నిధులు ఎంత. రాతపూర్వకంగా ఇవ్వాలని ఎంపీడీవో నరసింహమూర్తిని డిమాండ్ చేశారు. వారంలోపు సంబంధిత విషయాన్ని రాతపూర్వకంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు వసంత, భాగ్యమ్మ, నాగజ్యోతి, గంగమ్మ, సర్పంచులు రామచంద్రారెడ్డి, ఆదినారాయణ, రత్నమ్మ, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ చర్చలో ప్రజా సంఘాలకు చోటు కల్పించాలి

ప్రజాభూమి, అనంతపురము



హంద్రీ-నీవా సుజల స్రవంతి ప్రాజెక్టు నిర్వహణలో జరిగిన నిజానిజాలపై టిడిపి, వైసిపి పార్టీలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ బహిరంగ వేదికలో బహిరంగ చర్చకు సిద్ధమైన సందర్భంగా.. ఆ రెండు పార్టీలే కాకుండా ప్రజా సంఘాలను కూడా చర్చలో పాల్గొనేలా చేయాలని "ఏపీ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక"రాష్ట్ర ఉపాధ్యక్షులు కేవీ.రమణ,అనంతపురం జిల్లా అధ్యక్షులు జి.నారాయణ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వి. శ్రీనివాసులు కోరారు. ఈ మేరకు మంగళవారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. ఎటువంటి ప్రతిఫలాన్ని ఆశించకుండా జిల్లా అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్న జిల్లాలో గల మిగతా రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలను కూడా ఆ బహిరంగ చర్చలో భాగస్వాములను చేయాలని, అప్పుడే రెండు పార్టీల నిజ స్వరూపాలు, జిల్లా ప్రజలకు కళ్ళకు కట్టినట్లు తెలియపరచడం జరుగుతుందని పేర్కొన్నారు. లేకుంటే ఆ చర్చకు సూత్ర బద్ధత ఉండదని , ఎవరి గొప్పతనాన్ని వారు చెప్పుకొని, ఒకరిని మరొకరు నిందించుకుని వెళ్ళిపోవడం జరుగుతుందని, దానివల్ల జిల్లా ప్రజానీకానికి ఒరిగేదేమీ ఉండదని వారు అభిప్రాయపడ్డారు.

## 40 రోజుల్లో 40 ఏళ్ల అనుభవమున్న నాయకున్ని ఓడించాం

**అనంతపురం మినీ మహానాడులో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**

**ఘనంగా మినీ మహానాడు..**

**కార్యకర్త దగ్గరి నుంచి నా వరకు అందరూ ఒక్కటే**

**మన పాలనపై ప్రజల్లో సంతృప్తి కనిపిస్తోంది : ఎంపీ అంబికా**





ప్రజాభూమి బ్యూరో, అనంతపురము

తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా టికెట్ సాధించిన 40 రోజుల్లో 40 ఏళ్ల రాజకీయ చరిత్ర ఉన్న నాయకున్ని ఓడించామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. మంగళవారం నగరంలోని కమ్మ భవన్ లో మినీ మహానాడు నియోజకవర్గ నేతలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, అబ్జర్వర్ లక్ష్మీనారాయణతో పాటు అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. భారీ స్థాయిలో కార్యకర్తలు తరలిరావడంతో కమ్మభవన్ మొత్తం జనంతో నిండిపోయింది. బయట కూడా భారీ స్థాయిలో కార్యకర్తలు నిల్చుని కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా గత రెండు సంవత్సరాలలో చనిపోయిన కార్యకర్తలకు నివాళులర్పించి, మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టు తర్వాత తెలుగుదేశం పార్టీ ఉంటుందా, ఉండదా? అన్న కామెంట్స్ దగ్గర నుంచి 164 స్థానాలతో విజయం సాధించి.. వైసీపీని నేలమట్టం చేసిందన్నారు. దీనికి ప్రధానమైన కారణం ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ అన్నారు. పార్టీలో కష్టపడ్డ ఏ ఒక్కరికీ అన్యాయం జరగదని కచ్చితంగా న్యాయం చేస్తామని అన్నారు. కోటి సభ్యత్వాలతో దేశంలో ఏ ప్రాంతీయ పార్టీకి లేనన్ని సభ్యత్వాల రికార్డును సాధించారన్నారు. కేవలం రూ .100 కడితే రూ.5లక్షల భీమా సౌకర్యం కల్పించార న్నారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో మరణించిన ఐదుగురు కార్యకర్తల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ .5లక్షల వరకు సాయం అందిందన్నారు.

**గతంలో ఎప్పుడూ లేని విధంగా అభివృద్ధి**

గత ఐదేళ్లలో అనంతపురం అర్బన్ నియోజకవర్గ అభివృద్ధి కుంటుపడిందని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక అనంతపురం జిల్లాపై ప్రత్యేకంగా దృష్టి సారించారన్నారు. ఇటు రాప్తాడు, అటు అనంతపురంలో ఇద్దరు వైసీపీ ఎమ్మెల్యేలు ఉన్నా, గత ఐదేళ్లలో రుద్రంపేట రోడ్డు పూర్తి చేయాలేకపోయా రన్నారు. అది నేను ఎమ్మెల్యే అయ్యాకనే చేశానన్నారు. అందుకే ఈ 11 నెలల కాలంలోనే 165 మందికి రెండు కోట్ల రూపాయలు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసినట్లు వివరించారు. అనంతపురంలో ఇప్పటికే 35 కోట్లతో రోడ్లు, డ్రైనేజీలు నిర్మించామని, మరో 30 కోట్ల పనులు త్వరలోనే ప్రారంభమవుతాయన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ 750కోట్లతో నిర్మిస్తామన్నారు. నడిమి వంకకు ప్రొటెక్షన్ వాల్ రూ.80కోట్లతో త్వరలోనే పనులు ప్రారంభమవుతాయన్నారు. అక్టోబర్ 2 నాటికి డంపింగ్ యార్డ్ లో చెత్త లేకుండా చేస్తామని స్పష్టం చేశారు. డంపింగ్ యార్డును నగర సమీపంలో మరో ప్రాంతానికి తరలిస్తామని, ఇందుకు అనుమతులు కూడా వచ్చాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలన్నీ నెరవేరుస్తున్నామన్నారు. గాడితప్పిన ఆర్థిక వ్యవస్థను సరి చేస్తూ.. ఇప్పటికే మెగా డీఎస్సీ, అన్న క్యాంటీన్లు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు వంటివి చేశామన్నారు. వచ్చే నెలలో ప్రతి రైతుకు 20వేల రూపాయలు అన్నదాత సుఖీభవ కింద సాయం, ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా అమ్మకు వందనం కింద రూ .15వేల ఆర్థిక సాయం, ఆగష్టు 15నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అమలు చేస్తారన్నారు. అనంతపురం పలు అంశాలను తీర్మానించారు. అనంతపురం నగరానికి దూరంగా డంపింగ్ యార్డ్ ను తరలించుట, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణం, మరువంక నడిమి వంకలకు సైడ్ వాల్స్ ఏర్పాటు, అనంతపురం నగరానికి ఎలక్ట్రికల్ సిటి బస్సుల కోసం ప్రతిపాదనలు పంపించారని తెలిపారు.

**పార్టీలో ఉన్నది ఒక్కటే గ్రూపు**

అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో గ్రూపులకు తావు లేదని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. ఇక్కడ ఉన్నది తెలుగుదేశం పార్టీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గ్రూపు మాత్రమేనన్నారు. ఇప్పటికే చాలా మందికి నామినేటెడ్ పోస్టులు వచ్చాయని, కూటమిలో భాగస్వామ్యమైన జనసేన, బీజేపీలకు కూడా పదవులు దక్కాయని గుర్తు చేశారు. ఇంకా పార్టీలో కష్టపడ్డ ఏ ఒక్కర్నీ విస్మరించేది లేదని, కాస్త సమయం తీసుకున్నా కచ్చితంగా న్యాయం చేస్తామని అన్నారు. పార్టీలో చిన్న కార్యకర్త దగ్గర నుంచి నా వరకు అంతా సమానమేనని మనం అంతా పార్టీ కోసం పని చేస్తున్నామన్నారు. వచ్చే మహానాడుకు అర్బన్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని తిరుగులేని శక్తిగా మారుద్దామని, ఇందుకోసం అంతా ఐక్యంగా అడుగులు వేద్దామని ఎమ్మెల్యే దగ్గుపాటి పిలుపునిచ్చారు.

**మన పాలనపై ప్రజల్లో సంతృప్తి కనిపిస్తోంది : ఎంపీ అంబికా**

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల్లో సంతృప్తి కనిపిస్తోందని ఎంపి అంబికా లక్ష్మీనారాయణ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టారన్నారు. మంత్రి నారా లోకేష్ దావోస్ వెళ్లి లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు తెచ్చి.. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను తీరుస్తున్నారన్నారు. గుత్తి మండలంలో రూ.22వేల కోట్లతో రెన్యూ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారని.. దీని ద్వారా 1500మందికి ఉద్యోగాలొస్తాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు హంద్రీనీవా కాల్వ వెడల్పు చేసి.. ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తున్నారన్నారు. డబుల్ ఇంజన్ సర్కారులో రాష్ట్రంలో ఉన్న సమస్యలన్నీ పరిష్కారం అవుతున్నాయన్నారు. కడపలో జరిగే మహానాడుకు జిల్లా నుంచి పెద్ద ఎత్తున హాజరై.. విజయవంతం చేయాలని ఎంపీ అంబికా పిలుపునిచ్చారు.

## ఆక్రమణలపై గట్టి చర్యలు తీసుకోవాలి- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ.

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము




నగరంలో పండమేరు, నడిమివంక, వంకలు, తదితర కాలువల ఆక్రమణలపై గట్టి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ. సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో నగరంలో పండమేరు, నడిమివంక, వంకలు, తదితర కాలువల ఆక్రమణలపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నగరంలో పండమేరు, నడిమివంక, వంకలు, వాగులు ఆక్రమణలపై ఇప్పటికే సర్వే చేపట్టడం జరిగిందన్నారు. ఆక్రమణదారుల ఇంటికి నోటీసులు అతికించాలని, చేతికి కూడా నోటీసులు ఇవ్వాలని, పెయింటింగ్ కూడా వేయాలన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. ఆక్రమణదారులపై గట్టిగా చర్యలు తీసుకుంటేనే భయం ఉంటుందన్నారు. సర్వే అధికారులు ఆక్రమణలపై సర్వే చేయాలన్నారు. సంబంధిత ఆర్డీవో, తహసిల్దార్లు జాయింట్ కలెక్టర్ తో ఆక్రమణదారులపై ఎలాంటి చర్యలు తీసుకోవాలో మాట్లాడాలన్నారు. వాగులు, వంకల్లో ఎలాంటి ప్రమాదకర పరిస్థితులు ఉండరాదని, వర్షం వచ్చినా నీరు నిలబడకుండా ఉండేలా చర్యలు చేపట్టేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. నగరంలోని అన్ని డ్రైన్లలో నీరు వెళ్లేందుకు ఎలాంటి అవరోధాలు లేకుండా హైవేలా ఉండేలా శుభ్రం చేయాలన్నారు. ఆర్డిటి వద్దనున్న పండమేరు వంక నుంచి అనంతసాగరం చెరువు వరకు శుభ్రంగా కనిపించాలని, అక్కడి నుంచి సింగమల చెరువు వరకు సాఫీగా నీరు వెళ్లేందుకు ఎలాంటి అవరోధం లేకుండా చూసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, ఆర్డీఓ కేశవనాయుడు, నగర పాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, తహసీల్దార్లు హరికుమార్, మోహన్ కుమార్, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరి దేవి, నగరపాలక సంస్థ ఎస్ఈ చంద్రశేఖర్, ఈఈ షాకీర్ హుస్సేనీ, నగరపాలక సంస్థ ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు ఒక వరం

## టిడిపి పార్లమెంట్ కార్యదర్శి బొజ్జ మైసూరా రెడ్డి.

ప్రజాభూమి, పులివెందుల



శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు పులివెందుల పట్టణంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ కార్యక్రమా న్ని మంగళవారం నిర్వహించారు. ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి చొరవతో, సీఎం రిలీఫ్ ఫండ్ నియోజకవర్గంలోని ఎందరో పేదల ప్రాణాలు కాపాడుతున్నామని మైసూరా రెడ్డి అన్నారు. ఈ సందర్భంగావేముల మండలం గొంది పల్లి పంచాయితీ లోని రంగోరుపల్లె గ్రామంలో ఉండే కళ్ళ మల్ల శ్రీనివాసులు రెడ్డి కి 1,00,000 రూపాయలు లబ్ధిదారుని ఇంటి దగ్గరకే వెళ్లి చెక్కును అందజేశారు.ఈ సందర్భంగాఆయన మాట్లా డుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అంది స్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్దిదారులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి కికృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి వెంకటేశ్వర రెడ్డి , బొజ్జ గంగాధర్ రెడ్డి ,గంగ చంద్రారెడ్డి, రమేష్ రెడ్డి, మదన్ మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత ప్రిన్సిపల్ అన్నారెడ్డి బాలిరెడ్డి నేత్రదానం

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణం చిన్నన్న రూములలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ అన్నారెడ్డి బాలిరెడ్డి (82 సంవత్సరాలు) మంగళవారం మరణించడం తో అయన భార్య వెంకట లక్షుమ్మ, కుమారులు దామోదర్ రెడ్డి, శరత్ చంద్ర రెడ్డి, కుమార్తె పూర్ణిమ జ్యోష్న, కోడళ్ళు రూప్ సుమన, సుచిత లు నేత్రదానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు లకు సమాచారం ఇవ్వడం తో టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతుని నివాసం వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి కి పంపడం జరిగింది. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ మనిషి మరణా నంతరం మట్టిలో కలిసి పోయే నేత్రాలు దానం చేయడం ద్వారా అంధత్వం తో బాధ పడుతున్న అంధుల కు చూపు ఇచ్చి అంధ రహిత సమాజం గా నిర్మించేందుకు ప్రతి ఒక్కరు నేత్రదానం పై అవగాహనా కలిగి 9966509364 లేదా 7093204537 లకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా నేత్రదానానికి అంగీకరించిన కుటుంబ సభ్యులకు విశ్రాంత సైనికులు గంగిరెడ్డి, గోపాల్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు రవిచంద్ర రెడ్డి, భూపాల్ రెడ్డి, బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

# నేటితో ముగిసిన ఏపీ హాజీ ల హజ్ యాత్ర

ప్రజాభూమి, పులివెందుల




12వ తేదీ నుండి యాత్రలు కర్ణాటక లో మొదలై 20 తేదీ తెలంగాణలో ముగిశాయి. ఈ సందర్భంగా బెంగళూరు, తెలంగాణ హజ్ కమిటీ చెర్మెన్ లకు ఏపీ హజ్ కమిటీ చెర్మెన్ హస్సన్ భాషా, హజ్ కమిటీ డైరెక్టర్ షేక్. మహబూబ్ భాషా లు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే ఏడాది తప్పకుండా కడప, విజయవాడ, నుండి హాజీలను హజ్ యాత్రకు పంపిస్తామని మైనారిటీ మినిస్టర్ ఎస్ఎండి ఫరూక్, ఏపీ ప్రభుత్వ మైనార్టీ సలహాదారులు షరీఫ్ మాట ఇవ్వడం జరిగింది అన్నారు. హజ్ యాత్రకు వెళ్లే వారికి అన్ని సౌకర్యాలు సమకూర్చి సాగనంపడం జరిగిందన్నారు. అంతకుముందుగా వారిని సన్మానించడం జరిగిందన్నారు.

# జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

## - జనసేన పార్టీ నాయకులు దాసరి రవిశంకర్

ప్రజాభూమి, వేంపల్లె



జనసేన పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని ఆ పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నాయకులు డా దాసరి రవిశంకర్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జనసేన పార్టీ ప్రెసిడెంట్ టీమ్ పులివెందుల నియోజకవర్గం క్రియశీలక వాలంటీర్లకు పార్టీ సభ్యత్వ కిట్లను ఆయన మంగళవారం వేంపల్లె లో పంపిణి చేశారు. సభ్యత్వం చేసుకున్న ప్రతి ఒక్కరికి ఇంటింటికి వెళ్లి కిట్లు అందించడం జరిగిందన్నారు . ఇందులో భాగంగా వేంపల్లి మండలం లో డా రాజారాం, దశమందం మహేశ్వర కు కిట్లు అందజేశారు. సభ్యత్వం వల్ల కలిగే ప్రయోజనాలను ఆయన వివరించారు. పార్టీ బలోపేత విధి విధానాలపై వారితో చర్చించారు. రాబోవు రోజుల్లో పులివెందుల నియోజకవర్గం లో 5,000 వేలకు పైగా సభ్యత్వాలను చేసి పార్టీ ని మరింత బలోపేతం చేస్తామని దాసరి రవిశంకర్ తెలిపారు

# నిరుద్యోగులకు అండగా కూటమి ప్రభుత్వం,,,

**జాబ్ మేళా తో నిరుద్యోగ యువత కు బంగారు భవిష్యత్తు.**

**జాబ్ మేళాలో పాల్గొన్న చమర్తి జగన్మోహన్ రాజు**


ప్రజాభూమి ఒంటిమిట్ట:




రాష్ట్రంలో నిరుద్యోగులకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, జాబ్ మేళాలతో చాలామంది నిరుద్యోగులకు బంగారు భవిష్యత్తు లభిస్తుందని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. మంగళవారం రాజంపేట సమీపంలోని పాలిటెక్నిక్ కళాశాల నందు నిర్వహించిన జాబ్ మేళాను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగం యువతకు ఎంతో అవసరం, ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం లభించడం సాధ్యం కాదని, అందుకే కూటమి ప్రభుత్వం తరుపున నిరునిర్వహిస్తున్నామని ఇస్తూ జాబ్ మేళాలను నిర్వహిస్తున్నామని, ఈ జాబ్ మేళాలో అధిక సంఖ్యలో నిరుద్యోగ యువత ఉద్యోగాలు పొందడం ఎంతో ఆనందంగా ఉందని, భవిష్యత్తులో కూడా మరిన్ని కార్యక్రమాలు నిర్వహించి నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు, అలాగే స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, కూటమి ప్రభుత్వంలో లక్షలాదిమంది నిరుద్యోగులు ఉద్యోగులుగా మారి వారి భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోబోతున్నారని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి ముఖ్య నాయకులు, రాజంపేట పాలిటెక్నిక్ కాలేజ్ ప్రిన్సిపాల్, మరియు పలు కంపెనీల ప్రతినిధులు, నిరుద్యోగ యువతి, యువకులు పాల్గొన్నారు.

# నేటి నుండి ఘనంగా మంగంపేటలో శ్రీ వీరాంజనేయ స్వామి జయంత్యుత్సవాలు

ప్రజాభూమి ఒంటిమిట్ట:



ఒంటిమిట్ట మండలం పరిధిలోని కడప చెన్నై జాతీయ ప్రక్కన మంగంపేట, పోలు బుచ్చయ్యగారి పల్లె గ్రామ పరిధిలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించబడే శ్రీ శ్రీ శ్రీ వీరాంజనేయ స్వామి జయంత్యుత్సవాలు ఈ నెల 21వ తేదీ నుండి 23వ తేదీ వరకు ఘనంగా జరుగనున్నాయి. భక్తుల సంకట నివారణార్థంగా ప్రతి సంవత్సరం స్వామి వారి జయంత్యుత్సవాన్ని ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది విశ్వావసు నామ సంవత్సర వైశాఖ బహుళ నవమి నుండి ఏకాదశి వరకు ఉత్సవాలు కొనసాగనున్నాయి. ఆలయ పాలకమండలి సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు కలిసి ఏర్పాట్లను పూర్తి చేశారు.

జయంత్యుత్సవాల కార్యక్రమాలు ఇలా...

మే 21, బుధవారం ఉదయం 4 గంటలకు గణపతి పూజతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. అనంతరం స్వామివారికి పంచామృతాభిషేకం, ఆకుపూజ, సహస్రనామార్చన జరుగుతుంది. ఉదయం 6 గంటలకు మహామంగళహారతి, తీర్థప్రసాద వితరణ జరుగుతుంది. మధ్యాహ్నం 11:30 గంటల నుంచి అన్నదాన కార్యక్రమం ఉంటుంది. కడప శంకరాపురం నకు చెందిన కీశే ముమ్మడి రామసుబ్బారెడ్డి కుమారుడు యం.వి. మహేంద్రారెడ్డి కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. సాయంకాలం 4 గంటలకు అష్టోత్తర పూజ, హారతి, తీర్థప్రసాద వితరణ ఉంటుంది.మే 22, గురువారం పూజా కార్యక్రమాలు ఉదయం 4 గంటల నుంచే ప్రారంభమవుతాయి. అనంతరం ఉదయం 6 గంటలకు మహామంగళహారతి, తీర్థప్రసాద వితరణ జరుగుతుంది. ఉభయదాతలు గా ముమ్మడి వెంకటకృష్ణారెడ్డి, రాజమోహన్ రెడ్డి , రాజశేఖర్ రెడ్డి లు వ్యవహరించరున్నారు. మధ్యాహ్నం అన్నదానం కార్యక్రమ ను తిరుపతి విక్టరీ బార్ రెస్టారెంట్స్ కు చెందిన పోతిరెడ్డి వెంకటరెడ్డి కుటుంబ సభ్యులు నిర్వహించనున్నారు. సాయంత్రం ప్రత్యేక ఆకర్షణగా శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవమును మన్నూరు మురళిమోహన్ రెడ్డి కుటుంబ సమేతంగా నిర్వహించనున్నారు. రాత్రి 8 గంటల నుండి అన్నదానం కార్యక్రమం పోలు బుచ్చయ్యగారి పల్లె కు చెందిన ఎన్.నరసింహారెడ్డి (సందీప్ బోర్వెల్స్), కుటుంబం నిర్వహించనుంది. మే 23, శుక్రవారం ఉదయం 11 గంటల నుండి ముగింపు అన్నదాన కార్యక్రమం జరుగుతుంది. అన్నదాతలుగా కడపకు చెందిన రమేష్ రెడ్డి కుటుంబం వ్యవహరించనుంది.

ఈ మూడు రోజులపాటు జరగనున్న విశేష కార్యక్రమాల్లో యావత్ భక్తజన సమూహం పాల్గొని శ్రీ వీరాంజనేయ స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆలయ చైర్మన్ మరియు పాలకమండలి సభ్యులు కోరుతున్నారు. స్థానికంగా భారీ ఏర్పాట్లు జరిగాయి. ఉత్సవాల సందర్భంగా భక్తుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేపట్టారు.

"జై శ్రీ రామా!" అంటూ మార్మోగే మంగంపేట

ఈ జయంత్యుత్సవాల్లో ఆలయ ప్రాంగణం "జై శ్రీ రామా!" నినాదాలతో మారుమోగనుంది. విశేష పూజలు, కల్యాణ మహోత్సవం, అన్నదానాలతో మంగంపేట గ్రామం భక్తిశ్రద్ధలతో కళకళలాడనుంది.

# మహానాడు ఏర్పాట్లను పరిశీలించిన టిడిపి జిల్లా కార్యదర్శి జయరామి రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా ఈ నెల 27, 28, 29 తేదీల్లో కడప గడపలో నిర్వహించబోయే మహానాడు కార్యక్రమం ఏర్పాట్లు జోరుగా కొనసాగుతున్నాయి. ఈ మహాసభ ప్రాంగణాన్ని కడప జిల్లా టిడిపి కార్యదర్శి సింగారెడ్డి జయరామి రెడ్డి, పులివెందుల సర్పంచుల సంఘం తాలుకా అధ్యక్షుడు బోగ్గుల భాస్కర్ రెడ్డి మంగళవారం సందర్శించి పరిశీలించారు. సభా ప్రాంగణంలోని వేదిక నిర్మాణం, పార్కింగ్, భద్రత, తాగునీటి సదుపాయాలు, స్వచ్ఛత తదితర ఏర్పాట్లను వారు సమీక్షించారు. అనేక మంది కార్యకర్తలు, నాయకులు, ప్రత్యేక అతిథులు పాల్గొనే నేపథ్యంలో అన్ని విధాలా ఏర్పాట్లు ఉండాలంటూ నిర్వాహకులకు వారు సూచించారు. ఈ సందర్భంగా జయరామి రెడ్డి మాట్లాడుతూ కడపలో జరిగే ఈ మహానాడు ద్వారా తెలుగుదేశం పార్టీ బలాన్ని, లక్ష్యాలను ప్రజలకు మరింత సమీపంగా తీసుకెళ్లే అవకాశముందన్నారు. ప్రజా సమస్యలపై చర్చించేందుకు, పార్టీ భవిష్యత్ దిశగా కీలక నిర్ణయాలు తీసుకునేందుకు ఇది వేదికవుతుందన్నారు. ఈ మూడు రోజుల పాటు అనేక రాజకీయ తీర్మానాలు, ప్రజా సమస్యలపై సుదీర్ఘ చర్చలు, నాయకుల ఉపన్యాసాలు జరగనున్నట్లు తెలిపారు. మహానాడు సందర్భంగా ప్రజల ఆత్మవిశ్వాసాన్ని మరింత బలపర్చేలా టిడిపి నాయకత్వం పటిష్టమైన దిశానిర్దేశం ఇవ్వనుందని, ఈ యొక్క మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టిడిపి నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు సింగారెడ్డి జయ రామిరెడ్డి పిలుపునిచ్చారు. వారి వెంట సింగారెడ్డి శివకృష్ణా రెడ్డి, ఆదిత్య రెడ్డి, కమటం హరికుమార్ రెడ్డి, కంతూరి వెంకటేష్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాభూమి, వేంపల్లె



తెలుగు సినిమా హీరో జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ మండల కార్యదర్శి లక్ష్మణ్, భరత్, కుట్టి ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక పట్టణంలోని రాజీవ్ నగర్ కాలనీలోని అమ్మ అనాథ వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. అనంతరం అనాద వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. అనంతరం పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జూనియర్ ఎన్టీఆర్ మా అభిమాన తార మాత్రమే కాదు, ఆయన ప్రజల పట్ల చూపించే ప్రేమ, సేవాభావం అందరికీ ఆదర్శం అని అన్నారు. ఆయన పుట్టినరోజును అనాథ వృద్ధాశ్రమంలో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఎన్టీఆర్ ఆరోగ్యంగా ఉండాలని, భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమానులు చల్లా బాలాజీ, దస్తగిరి, ప్రవీణ్, శ్రీకాంత్, కిట్టూ, సుబహన్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ప్రజలకు ఇచ్చేంతవరకు కూటమి ప్రభుత్వం వారికి అండగా ఉంటుంది

**టైలింగ్ పాండ్ ను వెంటనే పునర్ నిర్మించకపోతే**

**యూనియన్ కర్మాగారం మూతపడుతుంది**

**టైలింగ్ పాండ్ ను పరిశీలించిన బీటెక్ రవి**

ప్రజాభూమి, పులివెందుల



వేములమండలం కేకే కొట్టాల గ్రామం సమీపంలో ఉన్న టైలింగ్ పాండ్ ను మంగళవారం పులివెందు ల నియోజకవర్గం ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బీటెక్ రవి) పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టైలింగ్ ఫాండ్ ఎత్తును పెంచేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారని అయితే ప్రజలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అందిం చేంతవరకు కూటమి ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందన్నారు. అలాగే అవసరమైతే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నుకూడా ఇక్కడికి వచ్చేందు కు కృషి చేస్తామన్నారు. వేముల మండలం కేకే కొట్టాల గ్రామం వద్ద ఉన్న టైలింగ్ పాండ్ ను సందర్శించిన పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి టైలింగ్ పాండ్ ఎత్తును పెంచేందుకు యూసి ఐ ఎల్ అధికారులు ప్రయత్నిస్తున్నారు నష్టపరిహారం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద పునరావాసం కల్పించాలని. టైలింగ్ పాండ్ ను వెంటనే పునర్ నిర్మించకపోతే యురేరియం కర్మా గారం మూతపడుతుందని టైలింగ్ పాండ్ ఎత్తును వెంటనే పెంచకపోతే వర్షం మీరు ఎక్కువ రావడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతారని తెలిపారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా టైలింగ్ పాంటును యురేనియం కర్మాగారాన్ని సందర్శిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మా రెడ్డి జోగిరెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, పార్థసారథి రెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హనుమాన్ శోభాయాత్రకు హిందూ బంధువులు తరలిరావాలి

ప్రజాభూమి, పులివెందుల



రేపు అంగరంగ వైభవంగా నిర్వహించే హనుమాన్ శోభయాత్ర కార్యక్రమానికి హిందూ బంధువులు ప్రతి ఒక్కరూ తరలి రావాలని హిందూ ఐక్య వేదిక సభ్యులు పిలుపునిచ్చారు.పులివెందుల పట్టణం లోని నూతన ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి వద్ద నుంచి గురువారం సాయంత్రం నాలుగు గంటలకు పూల అంగళ్ళ మీదుగా పాత బస్టాండ్ వరకు హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో హనుమాన్ శోభాయాత్ర కార్యక్రమా న్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.ఈ శోభా యాత్రలో కలశాలు పట్టేందుకు చిన్నారులు పేర్లు నమోదు చేసుకోవాలని వారు తెలిపారు. అలాగే బైక్ ర్యాలీ కూడా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపా రు. కావున హిందూ బంధువులు హనుమాన్ శోభయాత్రలో పాల్గొనాలని శ్రీరాముని వెంట రామ దండు లాగా హనుమాన్ శోభాయాత్ర వెంట భక్తజనం కదలి రావాలని ఐక్యవేదిక సభ్యులు పిలుపునిచ్చారు.

# ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు

## వృద్ధులకు అన్నదానం

ప్రజాభూమి, పులివెందుల




లింగాల మండలం ఇప్పట్ల గ్రామ సమీపంలో ఉన్న లీలావతి చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో జూని యర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలను జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడు పూల రమణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించా రు. ఈ సందర్భంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన కేకను కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ తమ అభి మాన నటుడు జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడు కలను ప్రతి ఏటా వృద్ధాశ్రమంలో జరుపుకుంటామన్నారు. జూనియర్ ఎన్టీఆర్ ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు శివ, శ్రీరామ్ యాదవ్, కన్నా,రహీం, అమీర్, రసూల్,హమీద్, సలీం, నాగరాజు, యోగా నంద్, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

# జె సి టీ కాలేజీ విద్యార్థిని ఫస్ట్ ర్యాంక్

ప్రజాభూమి, పులివెందుల




పులివెందుల పట్టణానికి చెందిన ముస్లిం మైనారిటీ నాయకులు నూరుల్లాహ్ కుమార్తె షేక్.నాఫియా తబస్సుమ్ అన్నా యూనివర్సిటీకి అనుసంధానం జె.సి.టీ కాలేజీ లో ఫస్ట్ ర్యాంక్ సాధించి రెండు స్వర్ణ పథకాలను కైవసం చేసుకుందని తండ్రి నూరుల్లాహ్ ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ జె సి టి ఇంజనీరింగ్ టెక్నాలజీ కాలేజ్ ఆఫ్ కోయంబత్తూర్ లో ఈ.సీ.ఈ పూర్తి చేసి కాలేజీలోని ఫస్ట్ ర్యాంక్ వచ్చిన శుభ సందర్భంలో కాలేజీ యాజమాన్యం రెండు స్వర్ణ పథకాలను బహుకరించినట్లు షేక్.నాఫియా తబస్సుమ్ తండ్రి పులివెందుల వాసి జిల్లా వైసిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ నూరుల్లాహ్ తెలుపుతూ సంతోషం వ్యక్తం చేస్తూ ప్రతి విద్యార్థిని విద్యార్థి ఇష్టపడి ఉన్నత చదువులు చదివి అటు కాలేజీకి తల్లిదండ్రులకు మంచి పేరు సంపాదించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరుకోవడం జరుగుతుందని తెలిపారు.

ప్రజాభూమి



## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కిషోర బాలికలకు అవగాహన సదస్సు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం తర్లుపాడు మండలం చెన్నారెడ్డి పల్లి గ్రామం లో కిషోరి వికాసం 2.0 కార్యక్రమం ఐసిడిఎస్ సూపర్ వైజర్ కృష్ణవేణి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా సూపర్ వైజర్ కృష్ణవేణి మాట్లాడుతూ కిశోరి వికాసం కార్యక్రమం అనేది బాలికల అభివృద్ధి కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూపొందించిన ఒక ప్రత్యేక కార్యక్రమం. దీని ద్వారా బాలికలకు విద్య, నైపుణ్యం, ఎదుగుదల, పోటీతత్వం, వ్యక్తిగత పరిశుభ్రత వంటి అంశాల గురించి అవగాహన కల్పించటం జరుగుతుంది అని,బాలికలకు విద్య, న్యూట్రిషన్, ఆరోగ్యం, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, యోగా, ఫిట్ నెస్ తదితర అంశాలపై శిక్షణ ఇవ్వటం జరిగిందని బాలికలకు బాల్య వివాహాలు, అత్యాచారాలు, పోక్సో చట్టం, ఆత్మరక్షణ, వృత్తి విద్య వంటి అంశాల గురించి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమం లో వెల్ఫేర్ అసిస్టెంట్ శ్రీకాంత్, మహిల పోలీస్ మౌనిక, ఏయన్ యం నాగ స్రవంతి అంగన్వాడీ టీచర్స్, బాలికలు పాల్గొన్నారు

## మహిళ బంగారు ఆభరణాల చోరీ-సీసీ కెమెరాల సహాయంతో నిందితురాలి అరెస్ట్.

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురంలో ఇటీవల జరిగిన వివాహ వేడుకకు హాజరయ్యేందుకు కుటుంబ సభ్యులతో కలిసి బస్సులో ప్రయాణిస్తున్న ఓ మహిళ దొంగతనానికి గురయ్యారు. ఆమె లగేజ్ బ్యాగ్‌లో ఉంచిన 127 గ్రాముల బంగారు ఆభరణాలు మాయమయ్యాయి. ఈ ఘటనపై మహిళ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు, గోల్డ్ మర్చంట్ అసోసియేషన్ స్పాన్సర్ చేసిన సీసీ కెమెరాల ద్వారా దర్యాప్తు నిర్వహించిన పోలీసులు, నిందితురాలిని గుర్తించి అరెస్ట్ చేశారు. ఆమె వద్ద నుంచి మొత్తం 127 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.

## పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా పటాన్ ఇబ్రహీం ఖాన్ ఎంపిక

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా పఠాన్ ఇబ్రహీంఖాను నిన్న నిర్వహించిన మినీ మహానాడులో పట్టణ అధ్యక్షుడు ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి అంకిత భావంతో పనిచేస్తానని , నాపై ఉన్న నమ్మకంతో పట్టణ అధ్యక్షుడు బాధ్యతలు సంపూర్ణంగా నిర్వహిస్తానని ఆయన అన్నారు ఈ సందర్భంగా మా అన్న అయినటువంటి మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు .

## శివ గామినీ అలంకరణ(మామిడి సేవ)లో శ్రీ మిట్ట గంగమ్మతల్లి..!

ప్రజాభూమి, చంద్రగిరి:



చంద్రగిరిలో శ్రీమిట్ట గంగమ్మ ఆలయములో గంగ జాతర సందర్భంగా మంగళవారం ఉదయం, అమ్మవారికి సుగంధ ద్రవ్యాలతో పాటుపంచ మృతా భిషేకంతోఅమ్మవారికి అభిషేకం గావించి,పట్టువస్త్రములు కట్టి,బంగారు ఆభరణములు,సువాసనలు గొలిపే పుష్పాలతో అలంకరించి,కుంకుమార్చన నిర్వహించిధూప, దీప, నైవేద్య , కర్పూర హారతులు ఇచ్చి భక్తులకు దర్శన ఏర్పాట్లు చేశారు.ఈ క్రమంలోభక్తులు అధిక సంఖ్యలో పాల్గొని,అమ్మవారిని దర్శించుకున్నారు. సాయంత్రంగురు స్వామి ఆధ్వర్యంలో భజనకార్యక్రమంనిర్వహించారు.ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయచైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి,ఆలయ అర్చకులు సుబ్బుస్వామి,సుబ్రమణ్యం స్వామి తీర్థ ప్రసాదాలుపంపిణీ చేశారు.

## హనుమాన్ శోభాయాత్ర : మే 22న మార్కాపురంలో వైభవంగా నిర్వహణ

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురంలోని తర్లుపాడు రోడ్డులో ఉన్న ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద నుండి ఈ నెల 22వ తేదీన సాయంత్రం 4 గంటలకు హనుమాన్శోభాయాత్రను అంగరంగ వైభవంగానిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని శోభాయాత్ర కమిటీ సభ్యులు ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేశారు.శోభాయాత్ర నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ శోభాయాత్రలో స్థానిక ప్రజలు, హిందూ సోదర సోదరీమణులు పెద్దఎత్తున పాల్గొని సనాతన ధర్మాన్ని గౌరవించే విధంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు."ప్రతి హిందువు హనుమాన్ శోభాయాత్ర విజయానికి తన వంతు కృషి చేయాలి. ఇది మన సంస్కృతి, సంప్రదాయాలను నిలబెట్టే సందర్భం. ఆంజనేయ స్వామి కృపకు పాత్రులు కావాలనుకుంటే తప్పక ఈ శోభాయాత్రలో పాల్గొనాలి" అని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

## చంద్రగిరి గోవింద ధామంకు రూ"1,00,116/- లు విరాళం అందజేసిన సర్పంచ్ రేవతి ప్రకాష్ రెడ్డి..!


ప్రజాభూమి,చంద్రగిరి:



నియోజకవర్గ కేంద్రమైనచంద్రగిరి పట్టణం నందు నూతనంగా నిర్మిస్తున్న గోవింద ధామంకు రెడ్డివారిపల్లి సర్పంచ్ రేవతి ప్రకాశ్ రెడ్డి రూ"1,00,116/- లువిరాళం ప్రకటిస్తూ దానికి సంబంధించిన చెక్కను ఎమ్మెల్యే పులివర్తి నాని కి అందజేసారు.గోవిందధామ నిర్మాణంలో రెడ్డివారిపల్లి పంచాయతీ నుండి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని సర్పంచ్ రేవతి ప్రకాశ్ రెడ్డి తెలిపారు.విరాళం ప్రకటించిన దాతకుఎమ్మెల్యే పులివర్తి నాని ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈకార్యక్రమంలో గోవిందధామం కమిటీ వీరంగారి రమేష్ రెడ్డి, డాక్టర్ వాసుతో పాటు కమిటీసభ్యులుపాల్గొన్నారు.

## పది మద్యం బాటిళ్లు సీజ్,వ్యక్తి అరెస్టు

ప్రజాభూమి పులివెందుల(సింహాద్రిపురం)



సింహాద్రిపురం మండలం బలపనూరు గ్రామంలో ఎస్ఐ రవికుమార్ సిబ్బందితో కలిసి గ్రామానికి వెళ్లగా అక్కడ ఒక వ్యక్తి తన ఇంటి ముందర మద్యం సీసాలు అమ్ముతుండగా ఎస్ఐ సిబ్బందితో కలిసి ఆ వ్యక్తిని పట్టుకుని అతని అరెస్టు చేసి అతని వద్దనుండి పది మద్యం బాటిల్లు స్వాధీనం చేసుకొని సీజ్ చేసి ఆ వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు .

## రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అధికారులపై అమలు చేయడం సమంజసం కాదు

**అధికారులపై కక్ష సాధింపు తగదు**

**ప్రభుత్వానికి బుద్ధి చెప్పనున్న ప్రభుత్వ ఉద్యోగులు**

**మున్సిపల్ చైర్మన్,వైకాపా నాయకులు**

ప్రజాభూమి, పులివెందుల



కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటినుంచి రెడ్ బుక్ రాజ్యాంగాన్ని వైకాపా నాయకుల మీద అమలు చేసి ఎంతోమందిని ఇబ్బందుల గురిచేసారని ఇప్పుడు అధికారులపై రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేయడం సమంజసం కాదని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్,మార్కెట్ మాజీ చైర్మన్ గోటూరు చిన్నప్పలు, వైకాపా నాయకులు హాల్ గంగాధర్ రెడ్డి లు అన్నారు. మంగళవారం వైకాపా నాయకు లు అధికారుల అక్రమ అరెస్టులు నిరసిస్తూ ఆర్డీఓ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ రెడ్డి లక్ష్మి కి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాజకీయ దురుద్దేశంతో మాజీ ఓఎస్డి కృష్ణమోహన్ రెడ్డిని నిరాధారమైన తప్పుడు సాక్షాదారాలు సృష్టించి అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపడం చాలా బాధాకరమన్నారు. దివంగత మాజీ ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హాయంలో పులివెం దుల ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు అప్పటి ఓ ఎస్ డి గా బాధ్యతలు చేపట్టిన కృష్ణమోహన్ రెడ్డి ప్రజలకు ఎన్నో సేవలందించారన్నారు. అలాంటి అధికారులను మద్యం కుంభకోణం కేసు పెట్టి జైలుకు పంపడం దుర్మార్గమైన చర్య అన్నారు. రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అధికారులపై అమలు చేయడం దారుణమని, ప్రభుత్వ ఉద్యోగులే ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు తొందరలో ఉన్నాయన్నారు. ఇలాంటి దుర్మార్గమైన పరిపాలన ఎప్పుడు అంతమవుతుందో అని ప్రతి ఒక్కరూ ఎదురుచూ స్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఐఏఎస్, ఐపీఎస్, రిటైర్డ్ అధికారులపై కక్ష కట్టి తప్పుడు కేసులు బనాయించడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులపై అక్రమ కేసులు బనాయించే వంటి కార్యక్రమాలు మానుకొని ప్రజలకు అందించే సంక్షేమ పథకాలపై దృష్టి సారించాలని వారు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ హాఫిజ్, దూదేకుల రాష్ట్ర అధ్యక్షుడు ఓతూరు రసూల్, కౌన్సిలర్లు పార్నపల్లి కిషోర్, రాజశేఖర్ రెడ్డి, ఖాదర్, కో ఆప్షన్ నెంబర్ చంద్రమౌళి వైకాపా నాయకులు మధుసూదన్ రెడ్డి, సర్వోత్తమ్ రెడ్డి, దేరంగుల చంద్రమౌళి, కోళ్ల భాస్కర్, హరి, మారుతి రెడ్డి, పద్మనాభ రెడ్డి తదితర వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## యురేనియం టైలింగ్ ప్లాంట్ ను పరిశీలించినటీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి)

**-రాష్ట్ర ఉపాధ్యక్షులు పేర్ల పార్థసారథి రెడ్డి , పేర్ల శేషా రెడ్డి , ట్రేడ్ యూనియన్ నాయకుడు, శ్రీనాద్ రెడ్డి**

ప్రజాభూమి ,వేముల



యురేనియం టైలింగ్ ప్లాంట్ వల్ల జరిగే నష్టాలను యూరినేయం ప్రాంత ప్రజలు బీటెక్ రవి కి, పేర్ల పార్థసారథి రెడ్డి వివరించడం జరిగింది. టైలింగ్ ప్లాంట్ ప్రాంతాన్ని యురేనియం ప్రాంత ప్రజలతో కలిసి పరిశీలించడం జరిగింది. పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ యురేనియం ప్రాంత ప్రజలకు న్యాయం చేస్తామన్నారు యురేనియం ప్రాంత ప్రజలు ఎవరు ఆ ధైర్య పడొద్దు మీ యొక్క సమస్యలను సీఎం చంద్రబాబు గారి దృష్టికి మరియు డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి దృష్టికి తీసుకుళ్ళి మీకు న్యాయం చేస్తామని భరోసా ఇవ్వడం జరిగింది. అంతవరకు టైలింగ్ ప్లాంట్ ఎత్తు పనులను ఎట్టి పరిస్తితులలో జరగనివ్వమని గ్రామస్తులకు హామీ ఇవ్వడం జరిగినది.

## పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకే పెద్ద పీట :ఎమ్మెల్యే పులివర్తి నాని

### పసుపు జాతరతో.. మినీ మహానాడు విజయవంతం

ప్రజా భూమి, తిరుపతి రూరల్





చంద్రగిరిలో తెలుగుదేశం పార్టీ విజయానికి కష్టపడిన కార్యకర్తలకు, నన్ను ఎమ్మెల్యేగా అఖండ మెజారిటీతో గెలిపించి పట్టం కట్టిన ప్రజల సేవకే నా జీవితం అంకితం చేస్తానని చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి వెంకట మణి ప్రసాద్ ( నాని) అన్నారు.మంగళవారం తిరుపతి రూరల్ మండలం రఘునాథ రిసార్ట్స్ లోని చంద్రగిరి నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో టిడిపి నియోజకవర్గ మినీ మహానాడు విజయవంతంగా జరిగింది. మొదటగా పార్టీ జెండా ఆవిష్కరించి,టిడిపి వ్యవ స్థాపకులు స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నియోజకవర్గం లో అనారోగ్య కారణంగా మృతి చెందిన టిడిపి కార్యకర్తలకు మృతికి సంతాపాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను అందరి వాడిని, అందరికీ అందుబాటులో ఉంటూ.ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ విజయానికి అహర్నిషల కృషి చేసిన నాయకులకు, కార్యకర్తలకు పార్టీ పదవులతో పాటు, నామినేటెడ్ పదవులు కట్టబెడుతున్నానని తెలిపారు. నియోజకవర్గం లో కష్టపడిన ప్రతి కార్యకర్తను నా కుటుంబ సభ్యులుగా కంటికి రెప్పలా కాపాడుకుంటానని భరోసా ఇచ్చారు. జూన్ మొదటి వారం నుండి ప్రతి గ్రామంలో పర్యటించి కార్యకర్తల. చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గ టిడిపి అధ్యక్షుడు సి ఆర్ రాజన్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుటుంబ సభ్యులు షాడో ఎమ్మెల్యేలుగా వ్యవహరించి భూ కబ్జాలు, మట్టి, ఇసుక మాఫియాలకు పాల్పడి ప్రజాధనాన్ని దోచుకుని దాచిపెట్టుకున్నారని విమర్శించారు. చెవిరెడ్డి చిల్లర చేష్టలు, లాలూచీ, కుట్ర, కుల రాజకీయాలు ఇక సాగవన్నారు. ఎమ్మెల్యే నాని కుటుంబ సభ్యులు ప్రజాసేవే లక్ష్యంగా ప్రజలకు నిస్వార్థంగా సేవలు అందిస్తున్నారని కొనియాడారు. తెలుగుదేశం పార్టీలోనే కష్టపడిన కార్యకర్తకు గుర్తింపు దక్కుతుందని తుడా చైర్మన్ డాక్టర్ సి దివాకర్ రెడ్డి పేర్కొన్నారు. తుడా చైర్మన్ గా చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే నాని అన్నతో కలిసి పని చేసి, నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దామన్నారు. మినీ మహానాడులో నియోజకవర్గం లో స్వర్ణముఖి నదిపై వంతెనల నిర్మాణానికి, రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరు, వైసీపీ పాలనలో టిడిపి కార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసులు ఉపసంహరణ చేయాలని, చంద్రగిరి నియోజకవర్గంలో యువతకు ఉపాధి కల్పించడం కోసం పరిశ్రమల స్థాపించాలి,, చంద్రగిరి నియోజకవర్గంలోని నాయకులకు కార్యకర్తలకు ఎక్కువ సంఖ్యలో పార్టీ పదవులు, నామినేటెడ్ పదవులు ఇవ్వాలనే అంశాలపై తీర్మానాలను ఆమోదించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కుమార్ రాజా రెడ్డి, వి రమేష్ రెడ్డి, కేశవుల నాయుడు, శివ కోటిరెడ్డి, హేమాంబరధర్ రావు, డీసీఎంఎస్ చైర్మన్ వి సుబ్రహ్మణ్యం నాయుడు, ఏ ఈశ్వర్ రెడ్డి, ఎం తిరుమలరెడ్డి, బడి సుధా యాదవ్, బెల్లంకొండ మురళి, జడ్పిటిసి నంగా పద్మజా రెడ్డి, నాగరాజు నాయుడు, ఎన్ చిన్నబాబు, ఎస్ గౌస్ బాషా, మునిశేఖర్ రాయల్, ఆరు మండలాల టిడిపి అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, గ్రామ కమిటీ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## తాగునీటి మోటర్ మరమ్మత్తుల విషయంలో ఘర్షణ ముగ్గురిపై కేసు నమోదు

ప్రజాభూమి ముద్దనూరు

మండల పరిధిలోని చిన్న దుద్యాల గ్రామంలో తాగునీటి మోటర్ మరమ్మత్తుల విషయంలో ఇరు వర్గాలు ఘర్షణ పడటంతో ముగ్గురిపై కేసు నమోదు అయింది. శ్రీ దస్తగిరి తెలిపిన సమాచారం మేరకు చిన్నది గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం పంచాయతీలో తాగునీటి సరఫరా చేసే మోటార్ పాడవడంతో గ్రామంలో తీవ్ర నీటి ఎద్దడి ఏర్పడింది. ఆర్డబ్ల్యూసీఏఈ ఆదేశాల మేరకు అదే గ్రామానికి చెందిన బిజెపి నాయకుడు అయినా వెంకటేశ్వర రెడ్డి ని అతని తమ్ము డైన శ్రీనివాస్ రెడ్డిని మరమ్మతులు చేసి గ్రామానికి నేటి సప్లై అయ్యేటట్లు చూడాలని కోరారు. వీరు ఇరువురు మరమ్మతులు చేసేందుకు అంగీకరించి బోర్ లో ఉన్న మోటార్ ను పైకి తీసేందుకు సన్నాహాలు చేస్తుండగా అదే సమయంలో గ్రామ సర్పంచ్ భర్త అయిన మదన్ మోహన్ రెడ్డి మరో ఇరువురు మా పంచాయతీలో మీరేంది పనులు చేసేది అని అడ్డుపడడంతో ఇరు వర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. అదే సమయంలో మదన్ మోహన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, ప్రసాద్ రెడ్డి, అనే ముగ్గురు వ్యక్తులు, వెంకటేశ్వర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి పై కత్తులతో దాడి చేసి తీవ్ర గాయాలు చేసినట్లు తెలిపారు, వెంకటేశ్వర రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## ఏడు మంది జూదరులు అరెస్ట్



ప్రజాభూమి, పులివెందుల (సింహాద్రిపురం)

సింహాద్రిపురం మండలం అగ్రహారం గ్రామ సమీపం లో పేకాట ఆడుతున్నారని ఎస్సైరవి కుమార్ కు మంగళవారం సమాచారం రావడంతో సిబ్బందితో కలసి అగ్రహారం గ్రామానికి తూర్పు దిక్కున బహిరంగ ప్రదేశంలో కంపచెట్ల కింద మంగతాయి అను జూదంఆడుతున్న 7 మంది వ్యక్తులను రైడ్ చేసి అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 5,190/రూపాయలుడబ్బులు సీజ్ చేసి వారి 7 మంది పై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

## ఆటలాడుతూ రాయి తల మీద పడి బాలుడు మృతి

ప్రజాభూమి, పులివెందుల



అయాన్ అను బాలుడు(10) ఆటలాడుకుంటూ గోడమీద రాయి పట్టుకోవడంతో ఆ రాయి తల మీద పడిఅయాన్ మృతి చెందిన ఘటన పులివెందులలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు పట్టణంలోని జెండా మాన్ వీధికి చెందిన కరిముల్లా అనే యువకుడికి అయాన్ అనే కుమారుడు ఉన్నాడు. అయితే కరిముల్లా ఇంటి సమీపంలో పాత గోడ వద్ద మంగళవారం రాత్రి అయాన్ ఆటలాడుతుండగా ప్రమాదవశాత్తు గోడ మీద ఉన్న రాయి అయాన్ పై పడి తీవ్ర గాయాల పాలయ్యాడు. ఈ విషయం గమనించిన స్థానికులు అయాన్ ను హుటాహుటిన ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు అయాన్ ను పరీక్షించిన వైద్యులు మృతి చెందినట్లు నిర్ధారించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఇక ఆరు రోజులు ఆధార్ నమోదు (వార్తకు స్పందన)

ప్రజా భూమి ముద్దనూరు

స్థానిక మేజర్ పంచాయతీలో ఆధార్ నమోదు కార్యక్రమం వారంలో ఆరు రోజులు ఉంటుందని ఎంపీడీవో ముకుందా రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో వీరభద్ర ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజా భూమిలో మంగళవారం ఆధార్ కోసం ప్రజల పడిగాపులు అనే వార్త రావడంతో వెంటనే స్పందించిన అధికారులు ప్రస్తుతం ఉప్పులూరు సచివాలయం డిజిటల్ ఆపరేటర్ నాగేంద్ర ముద్దనూరు సచివాలయం 2 లొ ఇన్ చార్జిగా అధికారుల ఆదేశానుసారం వారంలో మూడు రోజులు మాత్రమే మేజర్ పంచాయతీలో విధులు నిర్వహించేవారు అయితే ఆధార్ నమోదుకు ఎక్కువ ప్రజలు రావడంతో వివిధ కారణాలతో ఆలస్యమవు తుండేది వెంటనే వార్తకు సంబంధించిన అధికారు లు కొరపడుచున్న మరో డిజిటల్ ఆపరేటర్ ఏర్పాటు చేసి ఇకవారంలో ఆరు రోజులు నమోదు కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH.and Published from D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH Editor :A.RAMAMOHANREDDY,CELL: 9502116677